

# יהוה



# 613 ఆజ్ఞలు

ASSEMBLIES OF THE LIVING ELOHIM
AOTLE
Regd. no: 262/29th July 2013
INDIA, INTL.


**బ్రదర్. ఐజక్ ఆ. కుసుమ**

అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ యెలోహీమ్

మలికిపురం – 533 253. తూ॥గో॥జిల్లా.

1. నీ యెలోహీమ్ అయిన యావె ఒక్కడే సర్వశక్తిమంతుడని విశ్వసింపవలెను.
(నిర్గమ 20:2, 1కొరింథీ 8:6, ద్వితీయ 4:39)

2. నీ యెలోహీమ్ అయిన యావెను నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను ప్రేమింపవలెను. (ద్వితీ 30:10, 6:5, మత్తయి 22:37)

3. నీ యెలోహీమ్ అయిన యావెను నీ పూర్ణశక్తితోను, పూర్ణవివేకముతోను ప్రేమింపవలెను. (ద్వితీ 6:5, మార్కు 12:30)

4. నీ యెలోహీమ్ అయిన యావె ఒక్కడే అద్వితీయ తండ్రియని విశ్వసింపవలెను.
(ద్వితీ 6:4, మార్కు 12:29)

5. నీ యెలోహీమ్ అయిన యావెకు భయపడవలెను. (ద్వితీ 16:13,24, మత్తయి 10:28)

6. నీ యెలోహీమ్ అయిన యావెనే సేవింపవలెను. (నిర్గమ 23:25, మత్తయి 4:10)

7. నీ యెలోహీమ్ అయిన యావెను హత్తుకొని ఉండవలెను.
(ద్వితీ 10:20 1 థెస్స 5:21, రోమా 12:9)

8. నీ యెలోహీమ్ అయిన యావె మార్గములో నడువవలెను. (ద్వితీ 28:9, 1యెహాను 2:5,6)

9. నీ యెలోహీమ్ అయిన యావె మాట వినవలయును. (ద్వితీ 27:10, మత్తయి 17:5)

10. నీ యెలోహీమ్ అయిన యావె మాటకు విధేయులై యుండవలెను.
(ద్వితీ 26:17, అ.కా 2:29)

11. నీ యెలోహీమ్ అయిన యావెకు మాత్రమే సాగిలపడలెను.
(నిర్గమ 24:1, ప్రక 22:8,9, 1కొరింథీ 14:25)

12. నీ యెలోహీమ్ అయిన యావె పరిశుద్ధుడు గనుక నీవును పరిశుద్ధుడవై యుండవలెను.
(లేవీ 20:26, 1పేతురు 1:14)

13. నీ యెలోహీమ్ అయిన యావెను శోధింపకూడదు. (ద్వితీ 6:16, లూకా 4:12)

14. నీ యెలోహీమ్ అయిన యావెకు కృతజ్ఞుడవై యుండవలెను.
(ద్వితీ 8:10, కొలస్సీ 3:15, 1థెస్స 5:16,17)

15 .నీ యెలోహీమ్ అయిన యావె దృష్టికి యదార్థమైనదియు, ఉత్తమమైనదియు చేయవలెను.
(ద్వితీ 6:18,19, రోమా 12:2, 1యోహాను 3:22)

16. నీ యెలోహీమ్ అయిన యావెను మరువకూడదు. (ద్వితీ 6:12, 8:4, లూకా 12:36)

17. దశమభాగము యావె సొమ్ము. అది యావెకు ప్రతిష్ఠితమగును. (లేవీ 27:30, హెబ్రీ 17:5)

Isaac E. Kusuma

18. ప్రథమ సంతతి యావెకు చెందును. అది యావెకు ప్రతిష్టితమగును.
(నిర్గ 13:2, లూకా 2:24, ప్రకటన 14:4)

19. నీ యెలోహీమ్ అయిన యావె యొద్ద యదార్థపరుడువై నుండవలెను.
(ద్వితీ 18:13, మత్తయి 5:48)

20. ఇతర దేవతలను ఆరాధించినట్లు నీ యెలోహీమ్ అయిన యావెను ఆరాధించకూడదు.
(ద్వితీ 12:4, యోహాను 4:23,24)

21. నీ యెలోహీమ్ అయిన యావెను శపించకూడదు. (లేవీ 24:15, మత్తయి 12:31,32)

22. నీ యెలోహీమ్ అయిన యావెకు ప్రతిష్టితమైన సమస్తము యావెకు అతిపరిశుద్ధము.
(లేవీ 27:28, 1కొరింథీ 16:15).

23. నీ యెలోహీమ్ అయిన యావెకు ప్రతిషష్టతమైన దానిని అమ్మకూడదు. అది యావెకు చెందును. (లేవీ 27:21, 28)

24. నీ యెలోహీమ్ అయిన యావెకు ప్రతిష్టితమైన దానిని విడిపించకూడదు. అది యావెకు చెందును. (లేవీ 27:28)

25. నీ యెలోహీమ్ అయిన యావె సన్నిధిని వట్టిచేతులతో కనబడకూడదు.
(నిర్గమ 34:20, 23:15, ద్వితీయ 16:16,17 మత్తయి 5:23,24)

## TEMPLE

26. యావె మందిరమును నిర్మించవలెను. (నిర్గ 25:8, 1కొరింథీ 3:10)

27. యావె మందిరమును గౌరవించవలెను. (లేవీ 19:30, 1కొరింథీ 3:16,17)

28. యావె మందిరమును ఎల్లప్పుడు కాపాడుచుండవలెను.
(సంఖ్యా 18:3,4; 1తిమోతి 6:20, 2తిమోతి 1:14)

29. యావె మందిరములో యాజకులు, లేవీయులు తమకు అప్పగించిన విధులను నిర్వర్తించవలెను. (సంఖ్యా 18:6,7; హెబ్రీ 9:1, లూకా 1:5-9)

30. యాజకులు యావె మందిరములోనికి ప్రవేశించుటకు ముందు తమ కాళ్ళు, చేతులను కడుగుకొనవలెను. (నిర్గమ 30:17-21, హెబ్రీ 9:10)

31. పాదరక్షలతో పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశింపకూడదు. (నిర్గమ 3:5, యెహోషువ 5:15)

32. యావె మందిరములోనున్న ఏడు దీపముల దీప స్థంబమును యాజకులు వెలిగింపవలెను.
(నిర్గమ 27:21, హెబ్రీ 9:2)

Isaac E. Kusuma

33. యావె మందిరము యొక్క బాధ్యతను యాజకులు భరించవలెను. (సంఖ్యా 18:1,5; హెబ్రీ 5:1,2)

34. యావె మందిరములోనికి సకల అర్పణలను, దశమ భాగములను తీసుకొని రావలెను (ద్వితీయ 12:5,6; లూకా 11:42)

35. ప్రథమ సంతతి యావెది గనుక మరల ఎవ్వడును దానిని ప్రతిష్ఠింపకూడదు. (లేవీ 27:26)

36. పవిత్రమైన ప్రథమ సంతతి యావె గనుక ఎవ్వడును విడిపింపకూడదు. (సంఖ్యా 18:17,18)

37. దశమభాగములు యావెవి గనుక ఎవ్వడును విడిపింపకూడదు. (లేవీ 27:32–33; మత్తయి 23:23)

38. ప్రతిష్ఠితార్పణములను పరిశుద్ధస్థలములో తప్ప మరి ఎచ్చటైనను తినకూడదు. (లేవీ 10:13,14; 22:2; 6:16,26)

## VOWS AND OATHS

39. నాజీరు చేయబడిన వ్యక్తి ప్రత్యేకించుకున్న దినములలో తన తల వెంట్రుకలను స్వేచ్ఛగా ఎదుగనియ్యవలెను. (సంఖ్యా 6:5; న్యాయాధి 13:5)

40. నాజీరు చేయబడిన వ్యక్తి వ్రత దినములు పూర్తయిన పిదప తలవెంట్రుకలను గొరిగించుకొని అర్పణము తేవలెను. (సంఖ్యా 6:18; అ.కా. 21:23,24)

41. యావెకు మీ మ్రొక్కుబడులను సకాలమున చెల్లింపవలెను. (ద్వితీ 23:21,23; ప్రసంగి5:4)

42. ప్రమాణమునకు బద్ధులగుటకును లేక విరమించుకొనుటకును గల నియమములు. (సంఖ్యా 30:2–16)

43. నాజీరు చేయబడిన వ్యక్తి ద్రాక్షారసమునైనను, ద్రాక్షారస మద్యమునైనను త్రాగకూడదు. (సంఖ్యా 6:3; న్యాయ 13:13)

44. నాజీరు చేయబడిన వ్యక్తి పచ్చి ద్రాక్షపండ్లను తినకూడదు. (సంఖ్యా 6:3; న్యాయ 13:13)

45. నాజీరు చేయబడిన వ్యక్తి ఎండు ద్రాక్షపండ్లను తినకూడదు. (సంఖ్యా 6:3; న్యాయ 13:13)

46. నాజీరు చేయబడిన వ్యక్తి ద్రాక్షపండ్ల విత్తనములను తినకూడదు. (సంఖ్యా 6:3; న్యాయ 13:13)

47. నాజీరు చేయబడిన వ్యక్తి ద్రాక్షపండ్ల తొక్కలను (పై చర్మము) తినకూడదు. (సంఖ్యా 6:4; న్యాయ 13:13)

Isaac L. Kusuma

48. నాజీరు చేయబడిన వ్యక్తి చనిపోయిన వారి కొరకు తన్నుతాను అపవిత్రునిగా చేసుకొనకూడదు. (సంఖ్యా 6:7; న్యాయ 13:14)

49. నాజీరు చేయబడిన వ్యక్తి శవమునకు దగ్గరగా వెళ్లకూడదు. (సంఖ్యా 6:6)

50. నాజీరు చేయబడిన వ్యక్తి ప్రత్యేకించిన దినములలో తల వెంట్రుకలను కత్తిరించుకొనకూడదు. (సంఖ్యా 6:5; న్యాయ 13:5)

51. మ్రొక్కుబడి అర్పణములకు ప్రతిగా వేరొక అర్పణమును బదులు యియ్యకూడదు. (లేవీ 27:10; ప్రసంగి 5:5)

52. యావెకు చేయబడిన మ్రొక్కుబడులను, ప్రమాణములను విరమించుకొనకూడదు. (సంఖ్యా 30:2; 1తిమోతి 1:10,11)

53. అపవిత్రమైన జంతు కళేబరములను తినువాడు గాని, ముట్టినవాడు గాని అపవిత్రుడు. (లేవీ 11:8,24; 2కొరింథీ 6:17,18)

54. పవిత్రమైన జంతువులలో మృగముచే చీల్చబడిన, లేకదానంతట అది చచ్చిన దాని కళేబరములను తినువాడు గాని ముట్టినవాడు గాని అపవిత్రుడు. (లేవీ 11:39,40; 17:15)

55. అపవిత్రమైన దానిని అంటిన వస్తువులు అపవిత్రములు. (లేవీ 11:32-34; గలతీ 5:19)

56. బహిష్టు అయిన స్త్రీలు అపవిత్రులు. (లేవీ 15:19-24)

57. ప్రసవించిన స్త్రీలు అపవిత్రులు. (లేవీ 12:2-5; లూకా 2:22)

58. చర్మ సంబంధమైన అంటువ్యాధి గలవారు అపవిత్రులు. (లేవీ 13:2-3)

59. అంటువ్యాధి తగిలిన ఏవస్త్రమైనను అపవిత్రము. (లేవీ 13:47,50,51)

60. అంటువ్యాధి తగిలిన ఏ యిల్లు అయినను అపవిత్రము. (లేవీ 14:34,44)

61. రేతఃస్ఖలనము కలిగిన పురుషుడు అపవిత్రుడు. (లేవీ 15:2)

62. రేతఃస్ఖలనము తగిలినది ఏదైనను అపవిత్రము. (లేవీ 15:16,18)

63. రక్తస్రావముగల స్త్రీ అపవిత్రురాలు. (లేవీ 15:19, 25-28)

64. మనుష్యశవమును, దాని దగ్గరకు వచ్చిన మనుష్యులును అపవిత్రులు. (సంఖ్యా 19:11-14)

65. అపవిత్రుడు నిర్ణీత సమయములో స్నానముచేసి పవిత్రుడు కావలెను. (లేవీ 15:27)

66. అపవిత్రుడు నిర్ణీత సమయములో బట్టలు ఉతుకుకొని పవిత్రుడు కావలెను. (లేవీ 15:27)

67. చర్మసంబంధమైన అంటువ్యాధిగల అపవిత్రులు శుద్ధీకరణ సాంగ్యము నాచరింపవలెను. (లేవీ 14:2)

Isaac E. Kusuma

68. చర్మసంబంధమైన అంటువ్యాధిగల వారు రోమమంతటిని క్షౌరము చేయించుకొనవలెను. (లేవీ 14:9)

69. చర్మ సంబంధమైన అంటువ్యాధి గల వారు సులువుగా గుర్తింపబడవలెను. (లేవీ 13:45)

70. వ్యాధిగల శరీర భాగమును క్షౌరము చేయకూడదు. (లేవీ 13:33)

## PRIESTLY

71. యాజకులు తమకు అప్పగించబడిన బాధ్యతను విస్మరించరాదు. (లేవీ 10:7; హెబ్రీ 7:11-28)

72. యాజకులు అపవిత్రులు కాకూడదు. (లేవీ 21:1-4)

73. యాజకులు తమ సమీపబంధువుల నిమిత్తము మాత్రము అపవిత్రులు కావచ్చును. (లేవీ 21:1-4)

74. యాజకులు తమ తల వెంట్రుకలను స్వేచ్ఛగా ఎదుగనీయకూడదు. (లేవీ 10:6; యెహెజ్కేలు 44:20)

75. యాజకులు తమ పవిత్రవస్త్రములను చింపుకొనుటగాని, చినిగిన వస్త్రములతో సేవచేయుటగాని కూడదు. (లేవీ 10:6)

76. ప్రధాన యాజకుడు ఏశవమునైనను తాకి తన్నుతాను అపవిత్రునిగ చేసుకొనకూడదు. (లేవీ 21:11)

77. ప్రధానయాజకుడు సరియైన బలి లేకుండ అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశింపకూడదు. (లేవీ 16:2,3)

78. కళంకముగల ప్రధాన యాజకుడు అతిపరిశుద్ధ స్థలము లోనికి ప్రవేశింపనే ప్రవేశింప కూడదు. (లేవీ 21:21-23)

79. కళంకముగల యాజకుడు యావెకు ఆహారము అర్పించుటకు సమీపించకూడదు. (లేవీ 21:17)

80. యాజకులు తప్ప అన్యులెవరును యావెకు సేవచేయు నిమిత్తము సమీపించ కూడదు. (సంఖ్యా 18:4,22)

81. మలచిన రాళ్లతో బలిపీఠమును కట్టరాదు. (నిర్గమ 20:25)

82. యాజకులు మెట్లుమీదుగా బలిపీఠము మీదకు ఎక్కకూడదు. (నిర్గమ 20:26)

83. యాజకులు బంగారు బలిపీఠము మీద అన్యధూపమును వేయరాదు. (నిర్గమ 30:9)

84. పరిశుద్ధ అభిషేక తైలమువంటి తైలమును స్వంత ఉపయోగార్థము తయారు చేసుకొనరాదు. (నిర్గమ 30:31-33)

Isaac E. Kusuma

85. పరిశుద్ధ అభిషేకతైలమును వ్యర్థముగ ఉపయోగించ కూడదు. (నిర్గమ 30:32)

86. పరిశుద్ధ ధూపద్రవ్యమును దాని మేళనము చొప్పున స్వంత ఉపయోగార్థము తయారు చేసుకొనకూడదు. (నిర్గమ 30:37)

87. నిబంధన మందసము నుండి మోతకఱ్ఱలను తీయకూడదు. (నిర్గమ 25:15)

88. ప్రధానయాజకుని ఏఫోదు నుండి పతకమును తీయకూడదు. (నిర్గమ 28:28)

89. పరిశుద్ధ వస్త్రములు చినుగకుండునట్లు తయారు చేయవలెను. (నిర్గమ 28:32)

90. ఇశ్రాయేలీయుల భూభాగమందు ఆరు ఆశ్రయపురములను ఏర్పాటు చేయవలెను. (సంఖ్యా 35:11-13)

91. పురుషులందరు సున్నతి చేయించుకొనవలెను.
(ఆది 17:10-12,14; రోమా 2:28,29; ద్వితీ 10:16)

92. క్రొత్తగా జన్మించిన మగబిడ్డకు ఎనిమిదవ దినమున సున్నతి చేయింపవలెను. (లేవీ 12:3; లూకా 2:21; ద్వితీయ 30:6)

93. యాజకులు తమ కప్పగింపబడిన పనిని లేవీయులకు అప్పగించరాదు. (సంఖ్యా 18:2,3)

94. యాజకులు బోధించుటకుగాని, సేవచేయుటకుగాని ప్రత్యక్ష గుడారమునకు వచ్చినప్పుడు ద్రాక్షరసమునైనను, మద్యమునైనను సేవించి రాకూడదు. (లేవీ 10:9-11)

95. యావె మందిరములోనున్న మందసము ఎదుట యాజకులు సన్నిధి రొట్టెను ఉంచవలెను. (నిర్గమ 25:30)

96. యాజకులు ఉదయ సాయంకాల సమయములలో పీఠముపై ధూపము వేయవలెను. (నిర్గమ 30:7,8)

97. యాజకులు నిత్యము బలిపీఠముపై గల అగ్ని ఆరిపోనీకుండ చూడవలెను. (లేవీ 6:12,13)

98. యాజకులు ప్రతి దినము బలిపీఠముపై నుండి బూడిదను తీసివేయవలెను. (లేవీ 6:10-11)

99. యాజకులు అపవిత్రులను యావెమందిర శిబిరమునకు ఆవల నుంచవలెను. (సంఖ్యా 5:2,3)

100. యాజకులు పరిశుద్ధులుగా ఎంచబడవలెను. (లేవీ 21:8; 1తిమోతి 5:17)

101. యాజకులు ప్రత్యేక పరిశుద్ధ వస్త్రములను ధరించుకొనవలెను. (నిర్గమ 28:2-4)

102. యాజకులు పరిశుద్ధ అభిషేక తైలమును నియమము ప్రకారము తయారు చేయవలెను. (నిర్గమ 30:31)

Isaac E. Kusuma

103. యాజకులు హోమద్రవ్యములలో మిగిలిన నైవేద్యమును తినవలెను. (లేవీ 10:12-13)

104. యావె అభిషేకించిన యాజకుల మాట విని దానికి లోబడవలెను. (ద్వితీయ 17:9-11)

105. యాజకులు, లేవీయులు నివసించుటకు వారికి పురములు ఈయవలెను. (సంఖ్యా 35:2-3)

106. యాజకులు యావెకు ప్రతిష్టించుకున్నవారి యొక్క వెల నిర్ణయింపవలెను. (లేవీ 27:2,8,25)

107. యాజకులు యావెకు ప్రతిష్టించబడిన పశువుల యొక్క వెల నిర్ణయింపవలెను.
(లేవీ 27:11-13,27)

108. యాజకులు యావెకు ప్రతిష్టించబడిన గృహము యొక్క వెలను నిర్ణయింపవలెను.
(లేవీ 27:14,15)

109. యాజకులు యావెకు ప్రతిష్టించబడిన పొలమునకు వెల నిర్ణయింపవలెను.
(లేవీ 27:16,22,23)

110. ఒకడు పొరపాటున ప్రతిష్టితమైన దానిని తినిన యెడల ఆ ప్రతిష్టితమైన దానిలో ఐదవ వంతు కలిపి యియ్యవలెను. (లేవీ 22:14)

111. మీ భూమి ప్రథమ ఫలములో మొదటివాటిని యావె మందిరమునకు తేవలెను.
(నిర్గమ 23:19)

112. మీ అభివృద్ధినంతటిలో మొదటి దశమ భాగమును యావె సేవకై యావె మందిరములోనికి తేవలెను. (ద్వితీయ 14:22; సామెతలు 3:9)

113. రెండవ దశమ భాగమును యావె నియామక కాలముల నిమిత్తము వినియోగించవలెను.
(ద్వితీయ 14:23-26)

114. యావె సేవ నిమిత్తము యాజకులు, లేవీయులు దశమ భాగములో దశమభాగమును చెల్లించవలెను. (సంఖ్యా 18:25-29)

115. మీలో బీదలైనవారు నియామక కాలములాచరించు నిమిత్తము ఏడు సంవత్సరముల వ్యవధిలో మూడవ, ఆరవ సంవత్సరములలో మూడవ దశమ భాగమును భద్రపరచవలెను.
(ద్వితీయ 14:28,29)

116. అర్పణలను దశమ భాగములను ప్రార్థనాపూర్వకముగా యావెకు సమర్పించవలెను.
(ద్వితీయ 26:12-15)

117. మీ మొదటి పిండిముద్ద రొట్టెను ప్రతిష్టార్పణముగా యావె మందిరమునకు తీసుకొని రావలెను.
(సంఖ్యా 15:17-21)

Isaac E. Kusuma

118. తినుటకు వధింపబడిన పశువుల యొక్క శరీర భాగములలో యాజకులు తమవంతు పొందవలెను. (ద్వితీయ 18:2,3)

119. సకల పరిశుద్ధ నైవేద్యములను యావె మందిరములోనున్న యాజకులకు యియ్యవలెను. (సంఖ్యా 18:8–14)

120. గొఱ్ఱెల మొదటి బొచ్చును యాజకులు పొందవలెను. (ద్వితీయ 18:4)

121. ప్రథమ సంతతి యావెకు చెందును – కాని విడిపింపవలెను. (నిర్గమ 34:19,20)

122. అర్పణలను మీయిష్టము వచ్చిన చోటున అర్పించకుండ జాగ్రత్తపడవలెను. (ద్వితీయ 12:13)

123. గాడిద తొలి పిల్లను విడిపించవలెను. (నిర్గమ 34:20)

124. గాడిద తొలి పిల్లను విమోచింపని యెడల దాని మెడను విరుగదీయవలెను. (నిర్గమ 13:13)

125. ఇరువది సంవత్సరములుగాని, అంతకంటె ఎక్కువ వయస్సు గాని గల పురుషులందరు అరతులము పన్ను యావె మందిరమునకు చెల్లించవలెను. (నిర్గమ 30:12–16, రోమా 13:7; మత్తయి 17:24)

126. లేవీ గోత్రీయులందరికి ఇశ్రాయేలీయులతో భాగము ఉండరాదు. (ద్వితీయ 18:1)

127. యావెవంతు తప్ప లేవీయులకు స్వాస్థ్యము ఉండరాదు. (సంఖ్యా 18:20)

128. మీరు కప్పుకొను పైబట్ట నాలుగు చెంగులకు అల్లికలను చేసుకొనవలెను. (ద్వితీయ 22:12; ఎఫెసీ 6:14)

129. మీ కొరకు సన్నని నార పాగాను (కిప్పా) చేసుకొనవలెను. (నిర్గమ 39:29; ఎఫెసీ 6:17)

130. "యావె పరిశుద్ధుడు" అని పాగా (కిప్పా) కు ముందు భాగమున వ్రాయవలెను. (నిర్గమ 28:36,37; 39:30,31)

131. అంచులకుచ్చుల మీద నీలి సూత్రమును తగిలింపవలెను. (సంఖ్యా 15:38)

## JUDGES

132. ఒకసాక్షి యొక్క సాక్ష్యము మీద తీర్పు తీర్చకూడదు. (ద్వితీయ 19:15; 1తిమోతి 5:19)

133. న్యాయాధిపతులు నిరపరాధినైనను, నీతిమంతునైనను శిక్షింపకూడదు. (నిర్గమ 23:7; సామెతలు 17:26)

134. ఒక విషయమును పూర్తిగా పరిశీలించిన పిదప తప్ప న్యాయాధిపతులు తీర్పు తీర్చకూడదు. (ద్వితీయ 19:18; యోహాను 7:24)

Isaac E. Kusuma

135. తీర్పును ఏ విధముచేతనైనను అమలు జరుపవలెను.
(ద్వితీయ 17:10,11; 2పేతురు 2:9,10)

136. నిర్దోషిని నేరస్థుడని శిక్షింపకూడదు. (ద్వితీయ 22:26; సామెతలు 6:16,17)

137. ధర్మశాస్త్రమునకు మించిన అధిక శిక్ష విధించకూడదు.
(ద్వితీయ 25:2,3; రోమా 2:12; 2కొరింథీ 11:24)

138. యావె నియమించిన న్యాయాధిపతులను శపించరాదు. (నిర్గమ 22:28; యాకోబు 3:9)

139. ఆస్తికి సంబంధించిన తగాదాలకు తప్పక తీర్పు తీర్చవలెను. (నిర్గమ 22:9)

140. శరీరసంబంధమైన హాని జరిగినపుడు నష్ట పరిహారము చెల్లించవలెను.
(నిర్గమ 21:23-25; ద్వితీయ 25:11:1212)

141. వారసత్వపు హక్కుకు చెందిన తగవులలో తప్పక తీర్పు తీర్చవలెను.
(సంఖ్యా 27:8-11; ద్వితీయ 21:15-17)

142. న్యాయాధిపతి తన స్వంత నిర్ణయాల ప్రకారము న్యాయమును మల్లించక ధర్మశాస్త్రాను సారముగ తీర్పు విధించవలెను. (లేవీ 19:15; యెహెజ్కేలు 44:23,24)

143. న్యాయాధిపతులు లంచమును పుచ్చుకొనకూడదు. (నిర్గమ 23:8)

144. న్యాయాధిపతులు ధనవంతులవైపు పక్షపాతము చూపకూడదు. (లేవీ 19:15)

145. న్యాయాధిపతులు న్యాయ సమ్మతమైన తీర్పు విధించుటకు భయపడకూడదు. (ద్వితీయ 1:17)

146. న్యాయాధిపతులు పేదలకు పక్షపాతము చూపరాదు. (లేవీ 19:15; యాకోబు 2:9)

147. న్యాయాధిపతులు దరిద్రుల వ్యాజ్యెములో న్యాయమును విడిచి తీర్పు తీర్చకూడదు.
(నిర్గమ 23:6)

148. న్యాయాధిపతులు నేరస్తులను కటాక్షింపకూడదు. (ద్వితీయ 19:11-13,21)

149. న్యాయాధిపతులు పరదేశికే గాని, తండ్రిలేనివారికే గాని న్యాయము తప్పి తీర్పు తీర్చకూడదు.
(ద్వితీయ 24:17)

150. యావె ధర్మశాస్త్ర జ్ఞానములేని వారిని న్యాయాధిపతులుగా నియమించకూడదు.
(ద్వితీయ 1:13)

151. న్యాయాధిపతులు వ్యాజ్యెములో అబద్ధ సాక్ష్యమును అంగీకరింపకూడదు.
(ద్వితీయ 19:16-17)

152. తండ్రుల దోషమును బట్టిగాని, కుమారుల దోషమును బట్టిగాని ఒకనికి తీర్పు తీర్చకూడదు.
(ద్వితీయ 24:16)

Isaac E. Kusuma

153. ఒక వ్యక్తి ద్వారా గాయపరచబడినప్పుడు అతనికి తీర్పు విధించవలెను.
(నిర్గమ 21:18-25; లేవీ 24:17:21; ద్వితీయ 19:21)

154. ఒక జంతువు ద్వారా గాయపరచబడినప్పుడు తీర్పు విధించవలెను. (నిర్గమ 21:28-32)

155. ఒక జంతువు గాయపరచబడినప్పుడు తీర్పు విధించవలెను. (నిర్గమ 21:33,34)

156. ఒక జంతువు ద్వారా ఆస్తి నష్టము జరిగినప్పుడు తీర్పు విధించవలెను. (నిర్గమ 22:5)

157. అగ్ని ద్వారా ఆస్తినష్టము జరిగినప్పుడు తీర్పు విధించవలెను. (నిర్గమ 22:6)

158. ఋణగ్రస్థునిపై వచ్చిన అభియోగమునకు తీర్పు విధించవలెను. (నిర్గమ 22:14,15)

159. క్రయ విక్రయములలో వచ్చిన తగవులకు తీర్పు విధించవలెను. (లేవీ 25:14-17)

160. ధర్మశాస్త్రాను గుణంగా న్యాయాధిపతులు తగిన శిక్షలు విధించవలెను. (ద్వితీయ 25:2,3)

161. ఇద్దరు సాక్షుల మాటమీదనైనను, ముగ్గురు సాక్షుల మాటమీదనైనను ప్రతి సంగతి స్థిరపరచబడవలెను. (ద్వితీయ 19:15; హెబ్రీ 10:28)

162. యావె ద్వారా న్యాయాధిపతులను, నాయకులను మీరు ఏర్పరచుకొనవలెను.
(ద్వితీయ 16:18; అ.కా. 20:26; 6:1-7)

163. ఎవడైన పొరపాటున గాని, బుద్ధి పూర్వకముగా గానని పాపము చేసిన యెడల (ఆజ్ఞాతి క్రమము) అతడు అపరాధికుడు. (లేవీ 5:17; సంఖ్యా 15:30)

164. పాపమునకు విధింపబడు శిక్ష, అనగా యావె ఆజ్ఞలను అతిక్రమించిన వానికి నిత్యమరణము.
(సంఖ్యా 15:30,31; ద్వితీయ 29:20; 19:21; లేవీ 24:10-23; రోమా 6:20-23)

165. నీతిమంతుడైన ప్రధాన యాజకుని ద్వారా మారుమనస్సు పొందినవానికి ప్రాయశ్చిత్తము చేయబడును. (లేవీ 16:16,32-34; 19:21-22; సంఖ్యా 15:25; హెబ్రీ 9:11-15; 10:11-14; 7:26-28)

## SACRIFICES

166. ఉదయ సాయంకాలములయందు నిత్యమైన దహనబలిని అర్పించవలెను.
(సంఖ్యా 28:2-6; కీర్తనలు 51:51:17; 55:17; హోషేయ 6:6; 1పేతురు 2:5,9; 1:19; హెబ్రీ 13:15; 10:17,18; మీకా 12:33, ద్వితీయ 10:12,13; రోమా 12:1)

167. ఉదయ సాయంకాలములందు నైవేద్యమును పానార్పణమును అర్పించవలెను.
(సంఖ్యా 28:5,7)

168. ప్రతి విశ్రాంతి దినమందు అదనపు బలిని అర్పించవలెను. (సంఖ్యా 28:9,10)

Isaac E. Kusuma

169. ప్రతీ నెలపొడుపు దినమునందు అదనపు బలిని అర్పించవలెను. (సంఖ్యా 28:11)

170. పులియని రొట్టెల పండుగ అన్ని దినములందు అదనపు బలిని అర్పించవలెను. (సంఖ్యా 28:18-24)

171. మీ మొదటి పంటలో ఒక పనను పులియని రొట్టెల పండుగ మొదటి దినమున తీసుకు రావలెను. అ పనను మొదటి విశ్రాంతి దినమున తీసుకురావలెను. ఆ పనను మొదటి విశ్రాంతి దినమునకు మరు దినము యాజకుడు అల్లాడింపవలెను. (లేవీ 23:10-14)

172. పెంతుకోస్తు పండుగ దినమునందు రెండు కుంచముల పిండితో పులియబెట్టి కాల్చిన రెండు రొట్టెలను అర్పించవలెను. (సంఖ్యా 28:26,27)

173. పెంతుకోస్తు పండుగ దినమునందు రెండు కుంచముల పిండితో పులియబెట్టి కాల్చిన రెండు రొట్టెలను అర్పించవలెను. (లేవీ 23:17)

174. బూరల పండుగ దినమునందు అదనపు బలిని అర్పించవలెను. (సంఖ్యా 29:1-6)

175. ప్రాయశ్చిత్తార్థ పండుగ దినమునందు అదనపు బలిని అర్పించవలెను. (సంఖ్యా 29:7,8)

176. పర్ణశాల పండుగ అన్ని దినములందు అదనపు బలిని అర్పించవలెను. (సంఖ్యా 29:12,13)

177. మహాదినమైన అంత్యదినమందు అదనపు బలిని అర్పించవలెను. (సంఖ్యా 29:35,36)

178. బలికి అర్పించు పశువు దోషములేనిదై యుండవలెను. (లేవీ 22:21)

179. అర్పించు ప్రతీ నైవేద్యమునకు ఉప్పు చేర్చవలెను. (లేవీ 2:13)

180. దహన బలిని గూర్చిన విధి. (లేవీ 1:2,3)

181. పాప పరిహారార్థ బలని గూర్చిన విధి (లేవీ 6:25)

182. అపరాధ పరిహారార్థ బలిని గూర్చిన విధి (లేవీ 7:1,2,7)

183. సమాధానపు బలిని గూర్చిన విధి. (లేవీ 3:1)

184. నైవేద్యము గూర్చిన విధి. (లేవీ 2:1,2)

185. ఒకడుగాని, సమాజమంతయు గాని పొరపాటున ఏ తప్పిదము చేసినను పాప పరిహారార్థబలిని అర్పించవలెను. (లేవీ 4:13,14,27,28)

186. ఒకడు పరిశుద్ధమైన వాటి విషయములో పొరపాటున పాపము చేసిన యెడల అపరాధ పరిహారార్థ బలిని అర్పించవలెను. (లేవీ 5:15-19)

187. ఒకడు దోచుకొనిన దానిని గూర్చియేగాని, తన పొరుగువానితో బొంకుట వలనగాని అటువంటి మరి యే యితర తప్పిదములకును అపరాధ పరిహారార్థ బలిని అర్పించవలెను. (లేవీ 6:1-7)

Isaac E. Kusuma

188. పాప పరిహారార్థ బలి ఒకని తాహతకు తగినట్లుగా ఉండవలెను. (లేవీ 5:7,11)

189. రేతఃస్కలనము కలిగిన వ్యక్తి బలిని అర్పించవలెను. (లేవీ 15:13-15)

190. రక్తస్రావము కలిగిన స్త్రీ బలిని అర్పించవలెను. (లేవీ 15:28-30)

191. ప్రసవించిన స్త్రీ బలిని అర్పించవలెను. (లేవీ 12:6-8)

192. శుద్ధిపొందిన కుష్ఠి రోగి బలిని అర్పించవలెను. (లేవీ 14:2,10)

193. ప్రాయశ్చిత్తమునకై మీ బలుల రక్తమును మీ తండ్రియైన యావె బలిపీఠము మీద పోయవలెను. (ద్వితీయ 12:27)

194. అర్పణ నిమిత్తము పశువుకు పశువును మార్చినయెడల, అదియు దానికి మారుగ యిచ్చినదియు ప్రతిష్ఠితమగును. (లేవీ 27:10,33; హెబ్రీ 9:12)

195. యాజకులు ప్రతిష్ఠితమైన మాంసమును తినవలెను. (నిర్గమ 29:33; హెబ్రీ 13:10)

196. ప్రతిష్ఠిత మాంసము అపవిత్రపరచిన యెడల అగ్నితో కాల్చివేయవలెను. (లేవీ 7:19)

197. ప్రతిష్ఠిత మాంసమును నిర్ణీత సమయములలో తినని యెడల అగ్నితో కాల్చివేయవలెను. (లేవీ 7:17)

198. కళంకము గల ఏ పశవునైనను బలి నిమిత్తము యావెకు ప్రతిష్ఠించకూడదు. (లేవీ 22:20,22,24)

199. అన్యుని నుండి కళంకముగల దేనినీ తీసుకొనకూడదు. (లేవీ 22:25)

200. పులిసినదైనను, తేనెనైనను హోమముగా దహింపకూడదు. (లేవీ 2:11)

201. పడుపు సొమ్మును అర్పణముగా తీసుకొనిరాకూడదు. (ద్వితీయ 23:18)

202. కుక్క విలువను అర్పణముగా తీసుకొనిరాకూడదు. (ద్వితీయ 23:18)

203. తల్లిని, దానిపిల్లను ఒక్కనాడే వధింపకూడదు. (లేవీ 22:28)

204. పాప పరిహారార్థ బలిగా అర్పింపబడిన పక్షి తలను ఊడదీయకూడదు. (లేవీ 5:7-8)

205. ప్రతిష్ఠింపబడిన పశువులతో పని చేయించకూడదు. (ద్వితీయ 15:19)

206. ప్రతిష్ఠింపబడిన పశువు యొక్క బొచ్చు కత్తిరింపకూడదు. (ద్వితీయ 15:19)

207. ప్రతిష్ఠితమైన దానిని యాజకుని కుటుంబమునకు చెందని వారు తినకూడదు. (లేవీ 22:10,11; హెబ్రీ 13:10)

Isaac E. Kusuma

208. అన్యుడేగాని, జీతగాడే గాని ప్రతిష్ఠితమైన దానిని తినకూడదు.
(లేవీ 22:10-13; హెబ్రీ 13:10)

209. అన్యుని కియ్యబడిన యాజకుని కుమార్తె ప్రతిష్ఠార్పణమును తినకూడదు. (లేవీ 22:12,13)

210. యాజకుడు తన కొరకు అర్పించు నైవేద్యమును తినకూడదు. (లేవీ 6:23)

211. పాపపరిహారార్థ బలిగా తేబడిన ఏ పశువు రక్తము అతి పరిశుద్ధ స్థలములో చిందింపబడునో, ఆ పశువు మాంసమును తినకూడదు. (లేవీ 6:30)

212. దహనబలిగా అర్పించబడిన ఏ పశు మాంసమును తినకూడదు. (లేవీ 1:9)

213. పవిత్రత పొందుటకు ఎర్రని పెయ్య యొక్క బూడిదను ఉపయోగించవలెను.
(సంఖ్యా 19:2,9; హెబ్రీ 9:13)

214. బలిని అర్పించుటకు ఉపయోగించు పశువులు కనీసము ఎనిమిది దినములదై యుండవలెను.
(లేవీ 22:27)

215. బలి పీఠమునకు తగిలినదంతము ప్రతిష్ఠిత మగును. (నిర్గమ 29:37)

**DIETARY**

216. మీరు జంతువులలో అపవిత్రమైనది దేనినైనను తినకూడదు.
(నిర్గమ 14:3; ప్రకటన 22:27; అ.కా. 10:14)

217. మీరు జలచరములలో అపవిత్రమైనది దేనినైనను తినకూడదు. (లేవీ 11:10-12)

218. మీరు పక్షులలో అపవిత్రమైనది దేనినైనను తినకూడదు. (లేవీ 11:13)

219. మీరు ఎగిరేకీటకములలో అపవిత్రమైనది దేనినైనను తినకూడదు. (లేవీ 11:20,23)

220. మీరు నేలమీద ప్రాకుకీటకములలో దేనినైనను తినకూడదు. (లేవీ 11:41)

221. మీరు గుంపులుగా ఎగిరే పురుగులలో దేనినైనను తినకూడదు. (ద్వితీయ 14:19)

222. చనిపోయిన జంతువు దేనిని మీరు తినకూడదు. (ద్వితీయ 14:21)

223. చీల్చబడిన జంతుమాంసము మీరు తినకూడదు. (నిర్గమ 22:31)

224. రక్తమును తినకూడదు. (లేవీ 7:26,27)

225. మాంసముతోబాటు ప్రాణాధారమైన రక్తమును మీరు తినకూడదు. (ద్వితీయ 12:23)

226. మీరు అపవిత్రమైన జంతువుల కళేబరములను ముట్టరాదు. (ద్వితీయ 14:8)

227. అపవిత్రమైన దేనికైనను తగిలిన మాంసమును మీరు తినకూడదు. (లేవీ 7:19)

Isaac E. Kusuma

228. మీరు జంతువుల క్రొవ్వును తినకూడదు. (లేవీ 7:23,25)

229. మేకపిల్లను దాని తల్లిపాలతో ఉడుకబెట్టరాదు – ఎందుచేతననగా అది అన్యదేవతారాధికుల ఆచారము. (నిర్గమ 34:26)

230. అన్యదేవతకు బలినిచ్చుటగాని, ఆ బలి ద్రవ్యమును మీరు భుజించుటగాని చేయకూడదు. (లేవీ 17:7; నిర్గమ 34:15)

231. ఒకరిని చావపొడిచిన కారణముగ రాళ్ళతో కొట్టి చంపబడిన ఎద్దు మాంసమును మీరు తినకూడదు. (నిర్గమ 21:28)

232. అబీబునెల పదిహేనున యావెకు అర్పణములు అర్పించు వరకు పండుగ కొనియాడు నిమిత్తమై ఏ రొట్టెను మీరు భుజింపరాదు. (లేవీ 23:14)

233. అబీబునెల పదిహేనున యావెకు అర్పణములు అర్పించు వరకు పండుగ కొనియాడు నిమిత్తమై ఏవేయించిన ధాన్యమును మీరు తినరాదు. (లేవీ 23:14)

234. అబీబునెల పదిహేనున యావెకు అర్పణములు అర్పించు వరకు పండుగ కొనియాడు నిమిత్తమై ఏ పచ్చని వెన్నులను తినరాదు. (లేవీ 23:14)

235. క్రొత్తగా నాటిన ఫలవృక్షముల యొక్క ఫలములను మొదటి మూడు సంవత్సరముల వరకు మీరు తినరాదు. (లేవీ 19:23)

236. నాలుగవ సంవత్సరమున వృక్షఫలములన్నియు యావెకు ప్రతిష్ఠితమైన స్తుతియాగ ద్రవ్యములగును. (లేవీ 19:23,24)

237. అన్యదేవతల పానార్పణములలో పాల్గొనకూడదు. (ద్వితీయ 32:38; 1కొరింథీ 10:21,23)

238. ఎటువంటి త్రాగుబోతుతనమైన నిషేదము. (లేవీ 10:8–11, ఎఫెసీ 5:18)

239. ప్రాయశ్చిత్తార్థ పండుగ దినమున ఏమియు తినకూడదు. ఏమియు త్రాగకూడదు. (లేవీ 23:29,32)

240. పులియని రొట్టెల పండుగ దినమున పులిసిన రొట్టేదియు తినకూడదు. (నిర్గమ 13:3,7; 1కొరింథీ 5:6–8)

241. పులియని రొట్టెల పండుగ దినమున పులిసినదేదియు తినకూడదు. (నిర్గమ 13:2)

242. పస్కా గొఱ్ఱెపిల్ల మాంసముతో పులిసిన రొట్టెను తినకూడదు. (ద్వితీయ 16:2,3)

243. పులియని రొట్టెల పండుగ దినములలో మీ యిండ్లలో పులిసిన దేదియు కనబడకూడదు. (నిర్గమ 13:7; 12:19)

Isaac E. Kusuma

244. తినుటకు పవిత్ర జంతువులను మాత్రమే వధించవలెను. (దానంతట అది చచ్చినదిగాని, యితర జంతువులచే చీల్చబడినది గాని తినరాదు). (ద్వితీయ 12:21,22)

245. వధించిన పవిత్ర జంతువులయొక్క రక్తమును నేలమీద ఒలికించి మట్టితో కప్పివేయవలెను. (లేవీయ 17:13)

246. తినుటకు ఉపయోగించు నిమిత్తము జంతుమాంసమును పరీక్షింపవలెను. (లేవీ 11:2-8; ద్వితీయ 14:3-8)

247. తినుటకు ఉపయోగించు నిమిత్తము పక్షులను పరీక్షింపవలెను. (ద్వితీయ 14:11-19; లేవీ 11:11-19)

248. తినుటకు ఉపయోగించు నిమిత్తము మిడుతలను పరీక్షింపవలెను. (లేవీ 11:21,22)

249. తినుటకు ఉపయోగించు నిమిత్తము జలచరములను పరీక్షింపవలెను. (లేవీ 11:19)

250. నీ పొలములో వేరు వేరు జాతుల విత్తనములను చల్లరాదు. (లేవీ 19:19)

251. భిన్నజాతి జంతువులను సంకరపరచకూడదు. (లేవీ 19:19; 2కొరింథీ 6:14)

252. భిన్నజాతి జంతువులను జత కలిపి దున్నకూడదు. (ద్వితీయ 22:10; 2కొరింథీ 6:14,15)

253. నూర్చెడి ఎద్దు మూతికి చిక్కము పెట్టరాదు. (ద్వితీయ 25:4; 1కొరింథీ 9:8-10)

254. విశ్రాంతి సంవత్సరమున మీ భూమి దుననకూడదు - పైరు వేయకూడదు. (లేవీ 25:4)

255. విశ్రాంతి సంవత్సరమున మీ ఫలవృక్షముల తోటను సాగుచేయకూడదు. (లేవీ 25:4)

256. విశ్రాంతి సంవత్సరమున మీ పొలములోని పైరును కోయకూడదు. (లేవీ 25:5)

257. విశ్రాంతి సంవత్సరమున శుద్ధపరచని ద్రాక్షను ఏరుకొనకూడదు. (లేవీ 25:5)

258. సునాద సంవత్సరమున మీ భూమిదున్న కూడదు - పైరు వేయకూడదు. (లేవీ 25:11)

259. సునాద సంవత్సరమున మీ పొలములోని పైరును కోయకూడదు. (లేవీ 25:11)

260. సునాద సంవత్సరమున శుద్ధపరచని ద్రాక్షను ఏరుకొనకూడదు. (లేవీ 25:11)

261. యూవెకు చెందిన భూమిని శాశ్వత విక్రయము చేయరాదు. (లేవీ 25:23)

262. యాజకులకు, లేవీయులకు చెందిన భూమిని విక్రయించరాదు. (లేవీ 25:34)

263. యాజకులను, లేవీయులను విడనాడకూడదు. (ద్వితీయ 12:19)

264. ఫలవృక్షములను నాశనము చేయకూడదు. (ద్వితీయ 20:19)

265. పక్షిగూడును గాని, పిల్లనుగాని తీసుకొనునప్పుడు తల్లి పక్షిని విడిచి పెట్టవలెను. (ద్వితీ 26:6,7)

Isaac E. Kusuma

266. మీరు నేలమీద ప్రాకు జంతువులలో దేనినైనను తినకూడదు. (లేవీ 11:44)

267. మీరు నేల మీద ప్రాకు పురుగులలో దేనినైనను తినకూడదు. (లేవీ 11:42)

268. మీ ద్రాక్షతోటలలో వివిధమైన వాటిని విత్తకూడదు. (ద్వితీ 22:9)

## LAW (TORAH)

269. ఆజ్ఞలు మీ హృదయములలో నుండవలెను. (ద్వితీయ 6:6; రోమా 7:14)

270. ఆజ్ఞలను మీ పిల్లలచే అభ్యసింపచేయవలెను. (ద్వితీయ 6:7; సామె 22:6; ఎఫెసీ 6:4)

271. ఆజ్ఞలను మీ చేతులమీద సూచనలుగా కట్టుకొనవలెను. (ద్వితీయ 11:18)

272. ఆజ్ఞలను మీ కన్నుల యెదుట బాసికమువలె నుండవలెను. (ద్వితీయ 6:8; హెబ్రీ 10:16)

273. ఆజ్ఞలను నీ యింటి ద్వారబంధముల మీదను, నగర ద్వారముల మీదను వ్రాయవలెను. (ద్వితీయ 6:9; 27:3,8)

274. ప్రతి యేడవ సంవత్సరాంతమున ఆజ్ఞలను పఠించుటకై సమాజమంతయు కూడి రావలెను. (ద్వితీయ 31:10,11)

275. ఒకడు ఆజ్ఞలే గల ఒక ప్రతిని తన కొరకు వ్రాయించుకొని దాని ప్రకారము చేయవలెను. (ద్వితీయ 17:18-20)

276. ధర్మశాస్త్రము నుండి కుడికేగాని, ఎడమకేగాని తొలగిల్లకూడదు. (ద్వితీయ 5:33; యెహో1:7)

277. ఆజ్ఞలను నేర్చుకొనవలెను. (ద్వితీయ 5:1; మత్తయి 19:16,17)

278. ఆజ్ఞలను పాటించుటకు జాగ్రత్త పడవలెను. (ద్వితీయ 5:1,29; రోమా 2:13)

279. పూర్ణ హృదయముతోను, పూర్ణ ఆత్మతోను ఆజ్ఞలను అనుసరించి నడుచుకొనవలెను. (ద్వితీయ 26:16, 1యోహాను 2:3,4)

280. యావె ఆజ్ఞలకు దేనినీ కలుపరాదు. (ద్వితీయ 4:2; ప్రకటన 22:18)

281. యావె ఆజ్ఞలనుండి దేనినీ తీసివేయకూడదు. (ద్వితీయ 4:2; ప్రకటన 22:19)

282. ఒకడు చేసిన పాపములు ఒప్పుకొనవలెను. (పశ్చాత్తాపపడి ఆజ్ఞల ప్రకారము జీవించునట్లు మారుమనస్సు పొందవలెను) (సంఖ్యా 5:6,7; లేవీ 26:40; రోమా 6:9)

283. అందరికీ ఒక్కటే న్యాయవిధి. (సంఖ్యా 15:16; రోమా 2:11,12)

284. ఇంట కూర్చుండునప్పుడును, త్రోవన నడుచునప్పుడును, పరుండు నప్పుడును, లేచునప్పుడును ధర్మశాస్త్రము గూర్చి మాటలాడవలెను. (ద్వితీయ 6:7)

Isaac E. Kusuma

285. నీ జీవిత కాలమంతయు ధర్మశాస్త్రమును చదువు చుండవలెను. (ద్వితీయ 17:19,20; కీర్తనలు 1:2; యెహోషువ 1:8)

286. నీవు యావె కట్టడలను, ధర్మశాస్త్ర విధులను బోధించి (ప్రకటించి), నడువవలసిన త్రోవను, చేయవలసిన కార్యములను తెలుపవలెను.
(నిర్గమ 18:20; యెహోషువ 1:8; మత్తయి 24:14; ద్వితీయ 4:1,5,14; 1తిమోతి 4:11,13)

## IDOL WORSHIP

287. యావెను తప్ప వేరొక శక్తిని నమ్మకూడదు. (నిర్గమ 20:3; 1కొరింథీ 8:5,6)

288. ఆరాధించుటకై దేవతా ప్రతిమలను చేయకూడదు. (నిర్గమ 20:4; 1కొరింథీ 10:14)

289. వ్యర్థమైనదేవతల తట్టు తిరుగకూడదు. (లేవీ 19:4; 1కొరంథీ 10:20)

290. ఏ యితర దేవతలు సాగిలపడకూడదు. (నిర్గమ 20:4,5; ప్రకటన 22:8,9)

291. ఏ యితర దేవతలను పూజింపకూడదు. (ద్వితీయ 4:15-19; గలతీ 4:8,9)

292. ఏ యితర దేవతలకు మీ పిల్లలను బలిగా అర్పించకూడదు. (లేవీ 18:21)

293. కర్ణపిశాచిగలవారి దగ్గరకు పోకూడదు. (లేవీ 18:21)

294. సోదెగాండ్ర దగ్గరకు పోకూడదు. (లేవీ 19:31; అ.కా. 16:16-18)

295. వారి దేవదలను ఆశ్రయింపగోరి - ఈ జనములు తమ దేవతలను కొలుచునట్లు చేసెదనని అనుకొనకుండ జాగ్రత్తగా నుండవలెను. (ద్వితీయ 12:30)

296. నీ తండ్రియైన యావెను ఆరాధించు స్థలములో ఏ దేవతా స్థంభమునైనను నిలువ బెట్టకూడదు.
(ద్వితీయ 16:21,22)

297. నీ తండ్రియైన యావెను ఆరాధించు స్థలములో ఏ విధమైన వృక్షమును నాటకూడదు.
(ద్వితీయ 16:21)

298. మీరు సాగిలపడుటకు ఏదొకరూపముగ చెక్కబడిన రాతిని నిలుపకూడదు. (లేవీ 26:1)

300. ఏ సమాజమునకైనను యితర దేవతలను పూజించునట్లు బోధింపకూడదు.
(ద్వితీయ 13:12-14)

301. ఏ సహోదరునికైనను యితర దేవతలను పూజించునట్లు బోధింపకూడదు. (ద్వితీయ 13:6-8)

302. యితర దేవతలను పూజించి అట్లు చేయ ప్రేరేపించు వారిమాట వినకూడదు. (ద్వితీ 13:8)

303. యితర దేవతలను పూజించి అట్లు చేయ ప్రేరేపించువారి మాట సమ్మతింపకూడదు.
(ద్వితీయ 13:8)

Isaac E. Kusuma

304. యితర దేవతలను పూజించి అట్లు చేయ ప్రేరేపించు వారి యెడల జాలిపడకూడదు. (ద్వితీయ 13:8)

305. యితర దేవతలను పూజించి అట్లు చేయ ప్రేరేపించు వారిని కటాక్షింపకూడదు. (ద్వితీయ 13:8)

306. యితర దేవతలను పూజించి అట్లు చేయ ప్రేరేపించువారి తప్పును కప్పిపుచ్చరాదు. (ద్వితీయ 13:8)

307. దేవతా విగ్రహముల మీదనున్న వెండి బంగారములను ఆపేక్షించకూడదు. (ద్వితీయ 7:25)

308. నాశనము చేయబడని దేవతా స్థలములను పునర్నిర్మించకూడదు. (ద్వితీయ 13:6)

309. నిర్మూలము చేయబడిన దేవతా స్థలమందలి ఆస్తిని కొంచెమైన నీయొద్ద ఉంచుకొనకూడదు (ద్వితీయ 13:17,18)

310. విగ్రహసంబంధహేయమైన దానిని యింటికి తీసుకొని రాకూడదు. (ద్వితీయ 7:26)

311. విగ్రహ సంబంధహేయమైన దానిని అసహ్యించుకొనవలెను. (ద్వితీయ 7:26)

312. ఇతర దేవతల నామమున బోధింపకూడదు. (ద్వితీయ 18:20)

313. ఇతర దేవదల నామమున బోధించు వారి మాట వినకూడదు. (ద్వితీయ 13:3-4)

314. శకునము చెప్పు వారిని బ్రతుకనియ్యకూడదు. (నిర్గమ 22:18)

315. నీ తండ్రియైన యావె నామమున తప్ప, అహంకారముచేత చెప్పు ప్రవక్తమాటలకు భయపడకూడదు. (ద్వితీయ 18:22)

316. దేవతారాధికుల మార్గములలోనైనను, వారి ఆచారములనైనను అనుసరించి నడుచుకొనకూడదు. (లేవీ 20:23)

317. భవిష్యత్తు చెప్పు నిమిత్తము యితర దేవతలను ఆశ్రయించి మంత్రయోగములను చేయరాదు. (లేవీ 19:26)

318. శకునములను చెప్పించుకొనకూడదు. (ద్వితీయ 18:10,11)

319. జ్యోతిష్కులను సంప్రదించకూడదు. (లేవీ 19:26)

320. ఇంద్ర జాలములు చేయకూడదు. (ద్వితీయ 18:10,11; అ.కా. 13:6-10)

321. చేతబడులు చేయింపకూడదు. (ద్వితీయ 18:10,11)

322. దయ్యముల యొద్ద విచారణ చేయకూడదు. (ద్వితీయ 18:10,11)

323. ముహూర్తములను చూడకూడదు. (లేవీ 19:26)

Isaac E. Kusuma

324. పాపము మరియు అన్యదేవతల మార్గము తట్టు తిరిగి వెళ్లకూడదు.
(ద్వితీయ 17:16; గలతీ 4:9)

325. అన్యదేవతారాధికులు గల దేశవాసులతో నిబంధన చేసుకొనకుండ జాగ్రత్తపడుము.
(నిర్గమ 34:15)

326. అన్యదేవతారాధికుల రాజ్యములను ఉపేక్షింపకూడదు. (ద్వితీయ 20:16-18)

327. అన్యదేవతారాధికుల రాజ్యములపై కరుణ చూపరాదు. (ద్వితీయ 7:2)

328. మారుమనస్సు పొందని అన్యదేవతారాధికులను మీలో నివసింపచేయకూడదు.
(నిర్గమ 23:32,33)

329. అన్యదేవతారాధికులతో వియ్యమొందరాదు. (ద్వితీయ 7:3)

330. మారుమనస్సు పొందని అన్యదేవతారాధికులను యావె సమాజములో చేరనియ్యరాదు.
(ద్వితీయ 23:3,4)

331. మృతులను సంప్రతించ ప్రయత్నించకూడదు. (వారికేమీ తెలియదు). (ద్వితీయ 18:10,11)

332. స్త్రీ, పురుష వస్త్రములను ధరింపరాదు. (ద్వితీయ 22:5)

333. పురుషుడు, స్త్రీ వస్త్రములను ధరింపరాదు (ద్వితీయ 22:5)

334. ఉన్నియు నారయు కలిపి నేసినబట్టను (పరిశుద్ధ వస్త్రములు) వేసుకొనకూడదు.
(ద్వితీయ 22:11)

335. పచ్చబొట్లు మీ దేహములకు పొడిపించుకోకూడదు. (లేవీ 19:28)

336. చనిపోయిన ఏ ఒక్కరి నిమిత్తము మీ తలకిరుప్రక్కల గల జుత్తు గొరిగించుకొనకూడదు.
(లేవీ 19:27)

337. మీ గడ్డపు ప్రక్కలను గొరగకూడదు. (లేవీ 19:27)

338. చనిపోయిన ఏ ఒక్కరి నిమిత్తము మీ శరీరములను కోసుకొనకూడదు. (లేవీ 19:28)

339. అన్యదేవతారాధికుల క్షేమమునైనను, మేలునైనను విచారింపకూడదు. (ద్వితీయ 23:6)

340. యావె విరోధులకు భయపడకూడదు. (ద్వితీయ 7:21)

341. యావె విరోధులు చేసిన అక్రమములను మరిచిపోకూడదు. (ద్వితీయ 25:19)

342. మారుమనస్సు నొందిన ఎదోమీయులను ద్వేషింపకూడదు. (ద్వితీయ 23:7)

343. మారుమనస్సు నొందిన ఐగుప్తీయులను ద్వేషింపకూడదు. (ద్వితీయ 23:7)

344. చనిపోయిన ఏ ఒకర్రి నిమిత్తము మీతలను బోడిచేసుకొనరాదు. (లేవీ 21:5)

Isaac E. Kusuma

345. అన్యదేవతారాధనను పూర్తిగా నశింపచేయవలెను. (ద్వితీయ 12:2-4)

346. అన్యదేవతారాధనవైపు మరలిని పట్టణమునకు ధర్మశాస్త్రానుసారముగ జరిపించవలెను. (ద్వితీయ 13:12-15; జకర్యా 14:17,18)

347. అన్యదేవతారాధికుల దేశములను నిర్మూలము చేయవలెను. (ద్వితీయ 20:17)

348. అన్యదేవతారాధికుల ఆనవాలు లేకుండ చేయవలెను. (ద్వితీయ 25:19)

349. అన్యదేవతారాధికులు ఇశ్రాయేలీయులకు చేసిన దానిని జ్ఞాపకముంచుకొనుము. (ద్వితీయ 25:17,18)

350. యావెను తప్ప వేరొక దేవునికి బలి అర్పించకూడదు. (నిర్గమ 22:20)

351. నీ యెలోహీమ్ అయిన యావె నామమును వ్యర్థముగా ఉచ్ఛరింపకూడదు. (ద్వితీయ 5:11; మత్తయి 6:10)

352. నీ యెలోహీమ్ అయిన యావె పరిశుద్ధ నామమును అపవిత్రపరచకూడదు. (లేవీ 22:32)

353. నీ యెలోహీమ్ అయిన యావె నామమున ప్రమాణము చేయవలెను. (ద్వితీయ 6:13; మత్తయి 5:33)

354. నీ యెలోహీమ్ అయిన యావె నామమున అబద్ధమును ప్రవచించుట గాని, బోధించుటగా చేయకూడదు. (ద్వితీయ 18:20)

355. నీ యెలోహీమ్ అయిన యావె తన నామమునకు ఏర్పరచుకొనిన స్థలమునకు వెల్లవలెను. (ద్వితీయ 26:2)

356. యావె నామమున యాజకులు ప్రజలను ఆశీర్వదింపవలెను. (ద్వితీయ 10:8; సంఖ్యా 6:23-27)

357. నీ యెలోహీమ్ అయిన యావె నామమున అబద్ధ ప్రమాణము చేయకూడదు. (లేవీ 19:12; మత్తయి 5:33)

358. నీ యెలోహీమ్ అయిన యావె నామమును దూషించకూడదు. (లేవీ 24:16)

359. నీ యెలోహీమ్ అయిన యావె నామమునకు భయపడవలెను. (ద్వితీయ 28:58)

360. నీ యెలోహీమ్ అయిన యావె నామమును ప్రకటించవలెను. (ద్వితీయ 32:3; 12:21; కీర్తనలు 105:1; 1యోహాను 17:26)

361. వారమునకు ఏడవ దినము నీ యెలోహీమ్ అయిన యావె కు విశ్రాంతి దినము. (నిర్గమ 20:10; హెబ్రీ 4:4)

Isaac E. Kusuma

362. విశ్రాంతి దినమును పరిశుద్ధముగ నాచరించుటకు ముందుగానే సిద్ధపడవలెను.
(నిర్గమ 20:8; 16:23; హెబ్రీ 4:1)

363. విశ్రాంతి దినమున జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు.
(నిర్గమ 23:12; హెబ్రీ 4:10)

364. ఏడవ దినమున ప్రతివాడును తన చోట నిలిచి యుండవలెను. (స్వంత వ్యాపారములు చేయకయు, తమకిష్టమైన పనులు చేయకయు ఉండవలెను).
(నిర్గమ 16:29; యెషయా 58:13)

365. విశ్రాంతి దినమున మీయిండ్లలో అగ్గి రాజబెట్టకూడదు. (నిర్గమ 35:3; ద్వితీయ 32:22)

366. తరతరముల వరకు విశ్రాంతి దిన ఆచారమును ఆచరింపవలెను.
(నిర్గమ 31:16; హెబ్రీ 4:9)

367. విశ్రాంతి దినము నిత్య నిబంధన. అది ఎల్లప్పుడును యావెకును మనకును గురుతై యుండును. కావున దానిని అపవిత్రపరచువారు తన ప్రజలలో నుండి కొట్టివేయబడును.
(నిర్గమ 31:14,16,17; యెషయా 66:23,24)

368. నెల పొడుపు దినములను ఆచరింపవలెను.
(సంఖ్యా 28:11; యెషయా 66:23; కీర్తనలు 104:19)

369. నెల పొడుపు దినమున బూర ఊదవలెను. (సంఖ్యా 10:10; కీర్తనలు 81:3)

370. అబీబు నెలను ఆచరించవలెను. (ద్వితీయ 16:1; నిర్గమ 12:2)

371. సంవత్సరమునకు మూడు మారులు యావెకు పండుగల నాచరింపవలెను. 1. పులియని రొట్టెల పండుగ, 2. పెంతెకోస్తు పండుగ, 3. పర్ణశాలల పండుగ
(నిర్గమ 23:14-17; కొలస్సీ 2:16)

372. నీ యెలోహీమ్ అయిన యావె తన నామమును ప్రకటించుటకు ఏర్పాటు చేసుకున్న స్థలమున ఈ పండుగలు ఆచరింపవలెను. (ద్వితీయ 16:16)

373. ప్రతి కుటుంబము యావె సన్నిధిని కనబడి ఆయన పండుగలలో ఆనదింపవలెను.
(ద్వితీయ 16:14)

374. అబీబు నెల దశమినాడు పస్కా గొఱ్ఱెపిల్లను తీసుకొనవలెను. (నిర్గమ 12:3)

375. పస్కా గొఱ్ఱెపిల్ల నిర్దోషమైనదై యుండవలెను. (నిర్గమ 12:5,6; 1కొరింథీ 5:7)

376. పస్కా గొఱ్ఱెపిల్ల ఏడాది మగపిల్లయై యుండవలెను. (నిర్గమ 12:5,6)

377. గొఱ్ఱెలలో నుండియైనను, మేకలలో నుండి యైనను దానిని ఎన్నుకొనవలెను. (నిర్గమ 12:5,6)

Isaac E. Kusuma

378. అబీబు నెల పదునాలుగవ దినము వరకు మీరు దానిని ఉంచుకొనవలెను. (నిర్గమ 12:6,7)

379. పదునాల్గవదినము సాయంకాలము నందు పస్కా గొఱ్ఱెపిల్లను వధింపవలయును. (నిర్గమ 12:6,7; మత్తయి 27:45,46)

380. ఆ రాత్రియే పస్కా గొఱ్ఱెపిల్ల మాంసమును తినవలెను. (నిర్గమ 12:8)

381. పస్కా గొఱ్ఱెపిల్లను అగ్నితో కాల్చి తినవలెను. (నిర్గమ 12:9)

382. పస్కా గొఱ్ఱెపిల్ల ఉడికీ ఉడకనిదైనను, నీళ్ళతో వండబడినదైనను తినరాదు. (నిర్గమ 12:9,10)

383. ఉదయ కాలము వరకు పస్కా గొఱ్ఱెపిల్ల మాంసములోని దేదియూ మిగిలింపకూడదు. (నిర్గమ 12:10)

384. ఉదయ కాలము వరకు పస్కా గొఱ్ఱెపిల్ల మాంసములో మిగిలినది అగ్నితో కాల్చివేయవలెను. (నిర్గమ 12:10)

385. పస్కా గొఱ్ఱెపిల్ల మాంసమును పొంగని రొట్టెలతోను, చేదు కూరలతోను తినవలెను. (నిర్గమ 12:8)

386. పస్కాను యావెకు పండుగగా తరతరములకు నిత్యమైన కట్టడగా ఆచరింపవలెను. (నిర్గమ 12:14)

387. ఒకడు శవమును ముట్టుట వలన అపవిత్రుడైనను, దూర ప్రయాణము చేయుచుండినను... అతడు రెండవ నెలలో పస్కా గొఱ్ఱెపిల్లను వధింపవలెను. (సంఖ్యా 9:10,11)

388. పస్కా పండుగ విషయమైనకట్టడలన్నింటిని బట్టి వారు రెండవ నెలలో పండుగ ఆచరింపవలెను. (సంఖ్యా 9:11,12)

389. ప్రయాణములో ఉండని పవిత్రుడు పస్కాను ఆచరించుట మానిన యెడల ఆ మనుష్యుడు తన జనులలో నుండి కొట్టి వేయబడును. అతడు యావె అర్పణమును దాని నియామక కాలమున అర్పించలేదుగావున ఆ మనుష్యుడు తన పాపమును తానే భరించవలెను. (సంఖ్యా 9:13)

390. ఇది పస్కా పండుగను గూర్చిన కట్టడ – అన్యుడెవడును గొఱ్ఱె పిల్ల మాంసమును తినకూడదు. (నిర్గమ 12:43)

391. సున్నతి పొందని వాడెవడును దానిని తినకూడదు. (నిర్గమ 12:48)

392. పరదేశియు, కూలికి వచ్చిన సేవకుడెవడును దానిని తినకూడదు. (నిర్గమ 12:45)

393. పులిసిన దానితో పస్కా బలిని అర్పింపకూడదు. (నిర్గమ 34:25)

394. బలిగా అర్పించిన పస్కా గొఱ్ఱెపిల్లయొక్క క్రొవ్వు ఉదయము వరకు మిగుల నియ్యకూడదు. (నిర్గమ 23:18)

Isaac L. Kusuma

395. రెండవ నెల పస్కా గొఱ్ఱె పిల్ల యొక్క దేని భాగమును ఉదయము వరకు మిగుల నియ్యకూడదు. (సంఖ్యా 9:12)

396. పస్కా గొఱ్ఱెపిల్ల యొక్క మాంసములో కొంచెమైనను యింటిలో నుండి బయటికి తీసుకొని పోకూడదు. (నిర్గమ 12:46)

397. పస్కా గొఱ్ఱెపిల్ల ఎముకలలో దేనినైనను విరుగ గొట్టకూడదు. (నిర్గమ 12:46)

398. పండుగ నాచరించుటకు నీకును, నీతో నివసించు పరదేశికిని ఒక్కటి కట్టడ. (సంఖ్యా 9:14)

399. అబీబు పద్నాలుగు పస్కాను సిద్ధపరచుదినము. అబీబు పదిహేనులోగా మీ నివాసములలో నుండి పులిసిన దానిని తీసివేయవలెను. (నిర్గమ 13:7; లూకా 23:54)

400. పులియని రొట్టెల పండుగ మొదటి దినమున మీరు పరిశుద్ధ సంఘముగ కూడవలెను. (లేవీ 23:7)

401. పులియని రొట్టెల పండుగ మొదటి దినమున మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. (నిర్గమ 12:16)

402. పులియని రొట్టెల పండుగ మొదటి దినమున మీ పిల్లలకు ఐగుప్తును విడిచివచ్చిన వృత్తాంతమును తెలియ చెప్పవలెను. (నిర్గమ 13:8)

403. మొదటినెల పదునాల్గవ దినము సాయంకాలము మొదలుకొని ఆ నెల యిరువది ఒకటవ దినము సాయంకాలము వరకు మీరు పులియని రొట్టెలను తినవలెను. (నిర్గమ 12:18, 1కొరింథీ 5:8)

404. పులియని రొట్టెల పండుగ ఏడవ దినమున మీరు పరిశుద్ధ సంఘముగ కూడవలెను. (లేవీ 23:8)

405. పులియని రొట్టెల పండుగ ఏడవ దినమున మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. (నిర్గమ 12:16)

406. పులియని రొట్టెల పండుగ మొదటి రోజు విశ్రాంతి దినము మరునాడు మొదలుకొని లెక్కకు తక్కువ కాకుండా ఏడు వారములు లెక్కింపవలెను. ఆమరుసటి దినము పెంతెకోస్తు పండుగ. (లేవీ 23:15,16)

407. పెంతెకోస్తు పండుగ దినమున మీరు పరిశుద్ధ సంఘముగ కూడవలెను. (లేవీ 23:21; అ.కా. 20:16)

408. పెంతెకోస్తు పండుగ దినమున మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. (లేవీ 23:21)

Isaac E. Kusuma

409. పెంతెకోస్తును పండుగగా తరతరములకు నిత్యమైన కట్టడగా ఆచరింపవలెను. (లేవీ 23:21)

410. ఏడవ నెల మొదటి దినమున బూరల పండుగ. ఆ దినమున పరిశుద్ధ సంఘముగ కూడవలెను. (లేవీ 23:24)

411. ఏడవ నెల మొదటి దినమున జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. (లేవీ 23:25)

412. ఏడవ నెల మొదటి దినమున జ్ఞాపకార్థ శృంగధ్వని చేయవలెను. (బూరలు ఊదవలెను) (సంఖ్యా 29:1; లేవీ 23:24)

413. శ్రమల దినములయందును, ఉత్సవ దినముల యందును, నియామక కాలముల యందును, నెలల ఆరంభముల యందును బూరలు ఊదవలెను. (సంఖ్యా 10:9,10)

414. ఏడవ నెల పదియవదినము పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్థ దినము. (లేవీ 23:27)

415. ప్రాయశ్చిత్తార్థ దినమున కఠిన ఉపవాసముండవలెను. (లేవీ 16:29-31)

416. ప్రాయశ్చిత్తార్థ దినమున మీరు పరిశుద్ధ సంఘముగ కూడవలెను. (లేవీ 23:27-32)

417. ప్రాయశ్చిత్తార్థ దినమున జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. (లేవీ 23:28)

418. ఏడవ నెల పదియవ దినమున పాపముల నిమిత్తము ప్రాయశ్చిత్తార్థ సాంగ్యము జరుపవలెను. (లేవీ 16:29-34)

419. ఆ దినమున తన్నుతాను దుఃఖపరచుకొని ప్రతివాడు తన ప్రజలలో నుండి కొట్టివేయబడును. (లేవీ 23:29)

420. యాభైయ్యవ సంవత్సరపు ఏడవ నెల పదియవ దినమున శృంగనాధము చేసే దేశవాసులందరికీ విడుదల కలిగినదని చాటింపవలెను. (లేవీ 25:9,10,13)

421. ప్రాయశ్చిత్తార్థ దినమును తరతరములకు నిత్యమైనకట్టడగా ఆచరింపవలెను. (లేవీ 23:31)

422. పర్ణశాలల పండుగ మొదటి దినమున మీరు పరిశుద్ధ సంఘముగ కూడవలెను. (లేవీ 23:34,35)

423. పర్ణశాలల పండుగ మొదటి దినమున మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. (లేవీ 23:35)

424. మహాదినమైన అంత్యదినమున మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. (లేవీ 23:36)

425. మహాదినమైన అంత్య దినమున మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. (లేవీ 23:36)

426. పర్ణశాలల పండుగ దినములలో మీరు గుడారములలో నివసింపవలెను. (లేవీ 23:42)

Isaac E. Kusuma

427. గుడారమును పర్ణశాలల పండుగ దినమునకు ముందే నిర్మింపవలెను.
(లేవీ 23:40; నెహమ్యా 8:15-18; హోషేయ 12:9)

428. మొదటి దినమున మీరు దబ్బ పండ్లను, ఈత మట్టలను, గొంజి చెట్ల కొమ్మలను, కాలువల యొద్ద నుండు నిరవంజి చెట్లను పట్టుకొనవలెను. (లేవీ 23:40)

429. పండుగ ఏడు దినములు నీ యెలోహీమ్ అయిన యావె సన్నిధిని ఉత్సహించు చుండవలెను.
(లేవీ 23:40)

430. పర్ణశాలలను యావెకు పండుగగా మీ తరతరములకు నిత్యమైన కట్టడగా ఆచరింపవలెను.
( లేవీ 23:41)

431. ప్రతి యేడవ సంవత్సరము భూమికి మహా విశ్రాంతి కాలము (లేవీ 25:2-5)

432. భూమి యొక్క విశ్రాంతి కాల సస్యము అందరికీ ఆహారమగును. (లేవీ 25:6)

433. ఏడవ సంవత్సరము విడుదలనిచ్చే సంవత్సరము (ద్వితీయ 15:1-3)

434. ఏడవ సంవత్సరమున అప్పు విషయమై అన్యుని నిర్భంధింపవచ్చును. (ద్వితీయ 15:3)

435. ఏడవ సంవత్సరమున అప్పు విషయమై నీ సహోదరుని నిర్భంధింప కూడదు. (ద్వితీ 15:2)

436. యేడవ సంవత్సరము సమీపమైనదని బీదవాడైన నీ సహోదరునికి అప్పు యిచ్చుట మానకూడదు. (ద్వితీయ 15:9)

437. ఒకడు ప్రాకారము గల ఊరిలోని నివాసగృహమును అమ్మిన యెడల దానిని అమ్మిన దినము మొదలుకొని నిండు సంవత్సరము లోగా దానిని విడిపించవచ్చును. (లేవీ 25:29,30)

438. సునాద సంవత్సరమును ఆచరించి ప్రకటింపవలెను. (లేవీ 25:10-12)

439. సునాద సంవత్సరములో ప్రతివాడు తన స్వాస్థ్యమును తిరిగిపొందవలెను.
(లేవీ 25:13,23,24,28)

440. సునాద సంవత్సరమునకై ఏడేసి యేండ్లు గల సంవత్సరములను లెక్కింపవలయును.
(లేవీ 25:8)

441. నీ తల్లి దండ్రులను సన్మానించిగౌరవించవలెను. (నిర్గమ 20:12; మత్తయి 15:4)

442. పెద్దలను గౌరవించి సన్మానింపవలెను. (లేవీ 19:32; 1థెస్స 5:12,13)

443. నిన్నువలె నీ పొరుగు వానిని, సహోదరుడైనను, శత్రువైనను ప్రేమింపవలెను.
(లేవీ 19:18; మత్తయి 5:43,44)

444. పరదేశులను, క్రొత్తగా మారిన వారిని ప్రేమింపవలెను. (లేవీ 19:34)

Isaac E. Kusuma

445. నీ తల్లిదండ్రులను శపింపకూడదు. (నిర్గమ 21:17; మార్కు 7:10)

446. నీ తల్లిదండ్రులపై తిరుగబడి కొట్టరాదు. (నిర్గమ 21:15)

447. చెవిటి వానిని తిట్టకూడదు. (లేవీ 19:14)

448. నీ యెలోహీమ్ అయిన యావె నియమించిన అధికారిని శపించకూడదు.

449. నీ యెలోహీమ్ అయిన యావె సేవకుల మాటకు తిరుగబడకూడదు. (ద్వితీయ 17:11)

450. వ్యాపారములో ఒకరినొకరు బాధించుకొనకూడదు. (లేవీ 25:14)

451. అవకాశవాదులై ఒకరినొకరు బాధించుకొనరాదు. (లేవీ 25:17)

452. పరదేశిని విసిగింపరాదు. (నిర్గమ 22:21)

453. పరదేశిని బాధింపరాదు. (నిర్గమ 22:21)

454. తన యజమానుని యొద్ద నుండి తప్పించుకొని వచ్చిన దాసుని తిరిగి అప్పగింపరాదు. (ద్వితీయ 23:15)

455. తన యజమానుని యొద్ద నుండి తప్పించుకొని వచ్చిన దాసుని బాధింపకూడదు. (ద్వితీయ 23:16)

456. విధవరాలినైనను, దిక్కులేని పిల్లలనైనను బాధింపకూడదు. (నిర్గమ 22:22; 1తిమోతి 5:3,16)

457. నీ సహోదరుడు బీదవాడై నీకు అమ్మబడిన యెడల వాని చేత బానిస సేవ చేయించుకొనకూడదు. (లేవీ 25:39)

458. నీ సహోదరుని బానిసగా అన్యులకు అమ్మరాదు. (లేవీ 25:42)

459. మీ భూమి పంటను కోయునప్పుడు నీ పొలము యొక్క మూలలను బీదలనిమిత్తము విడిచి పెట్టవలెను. (లేవీ 19:9)

460. మీ భూమి పంట కోయునప్పుడు మీ కోతలో పరిగెను బీదల నిమిత్తము విడిచిపెట్టవలెను. (లేవీ 19:9)

461. నీ ఫల వృక్షముల తోటలో రాలిన పండ్లను బీదల నిమిత్తము విడిచిపెట్టవలెను. (లేవీ 19:10)

462. నీ పొలములో పంటకోయుచున్నప్పుడు పొలములో ఒక పన మరచిపోయిన యెడల అది బీదల నిమిత్తము విడిచి పెట్టవలెను. (ద్వితీయ 24:19)

463. నీ ఫలవృక్షముల తోటలో ఆలీవ్ లేక ద్రాక్షపండ్లను ఏరునప్పుడు నీ వెనుకనున్న పరిగెను బీదల నిమిత్తము వదలివేయవలెను. (ద్వితీయ 24:20,21)

464. నీ యెలోహీమ్ అయిన యావె ఎన్నుకున్న సేవకుని మాటవిని శిరసావహించవలెను. (ద్వితీయ 18:15-19)

Isaac E. Kusuma

465. నీ యెలోహీమ్ అయిన యావె నియమించిన వాడే రాజుగా నుండవలెను.
(ద్వితీయ 17:14,15)

467. కూలివాని కూలి నిర్ణీత సమయమునకు మించి నీవద్ద ఉంచుకొనకూడదు.
(లేవీ 19:13; యాకోబు 5:4)

468. అప్పిచ్చిన దాని నిమిత్తము తాకట్టు వస్తువును బలవంతముగ తీసుకొనరాదు.
(ద్వితీయ 24:12,13)

469. బీదవాని అవసరములలో అప్పుకై పెట్టిన తాకట్టును ఉంచుకొనకూడదు. (ద్వితీయ 24:12,13)

470. విధవరాలి నుండి ఎటువంటి తాకట్టు వస్తువును తీసుకొనరాదు. (ద్వితీయ 24:17)

471. ఒకని జీవనాధారపు వస్తువును తాకట్టుగా పెట్టరాదు. (ద్వితీయ 24:6)

472. అన్యునికి వడ్డీ తీసుకొని అప్పు యియ్యవచ్చును. (ద్వితీయ 23:20)

473. రాజు తన సైనిక శక్తిపై ఆధారపడకూడదు. (ద్వితీయ 17:16)

474. తన హృదయము తొలగగిపోకుండునట్లు రాజు అనేకమంది స్త్రీలను వివాహము చేసుకొనకూడదు. (ద్వితీయ 17:17)

475. రాజు సిరిసంపదలకు దాసోహం కాకూడదు. (ద్వితీయ 17:17)

476. బీదవాడైన నీ సహోదరుని కరుణింపకుండ నీ హృదయమును కఠినపరచుకొనకూడదు. (ద్వితీయ 15:7; మత్తయి 5:42)

477. బీదవాడైన నీ సహోదరునికి సహాయపడు నిమిత్తము నీ చేతిని ముడుచుకొనకుము.
(ద్వితీయ 15:7,8)

478. బీదవాడైన నీ సహోదరునికి అప్పుయిచ్చిన యెడల వడ్డీకై బలవంత పెట్టరాదు.
(నిర్గమ 22:25; మత్తయి 5:40)

479. నీ సహోదరులకు దేనినీ వడ్డీకియ్యరాదు. (లేవీ 25:37)

480. ఇశ్రాయేలు దాసుడను తన నిర్ణీత కాలము దాటిన తరువాత నీవు వట్టి చేతులతో వానిని పంపివేయ కూడదు. (ద్వితీయ 15:13)

481. నీ యెలోహీమ్ అయిన యావె ఆజ్ఞల ప్రకారము బీదలకు సహాయపడలెను. (ద్వితీయ 15:8,11; లేవీ 25:35,36)

482. ఇశ్రాయేలీ సేవకుడు స్వతంత్రుడై వెళ్లిపోయినప్పుడు యజమాని అతనికి కానుకలియ్యవలెను. (ద్వితీయ 15:12-14,18; లేవీ 25:39-42; నిర్గమ 21:2-6)

Isaac E. Kusuma

483. అప్పుకై పెట్టిన తాకట్టును తిరిగి తాకట్టు పెట్టిన వ్యక్తికి అప్పగింపవలెను. (ద్వితీయ 24:12-13)

484. కూలివానికి ఏనాటి కూలి ఆనాడే యియ్యవలెను. (ద్వితీయ 24:14,15)

485. పొరుగువాడు నీ ద్రాక్షతోటకు వచ్చినప్పుడు చాలినంత వరకు ద్రాక్షపండ్లను తిననియ్యవలెను. (ద్వితీయ 23:24)

486. పొరుగువాడు నీ పంట చేనుకు వచ్చినప్పుడు చాలినన్ని వెన్నులు త్రుంచుకో నియ్యవలెను. (ద్వితీయ 23:25)

487. నీ సహోదరుని జంతువు పడియుండుట చూచిన యెడల సహాయము చేయవలెను. (ద్వితీయ 22:4)

488. గ్రుడ్డివాని ఎదుట అడ్డము వేయరాదు. (లేవీ 19:14)

489. నీ సహోదరలుపై అసహ్యించుకొనరాదు (నిర్నిమిత్తముగ కోపపడకూడదు). (లేవీ 19:17)

490. దుష్కార్యము జరిపించుటకై సమూహమును వెంబడించవద్దు. (నిర్గమ 23:2)

491. హెబ్రీయులైన బానిసలను వారికి గల ప్రత్యేక చట్టముల ప్రకారమే చూడవలెను. (నిర్గమ 21:2-6; ద్వితీయ 15:12-18; లేవీయ 25:39-43)

492. పరదేశి బానిసల యొక్క నియమములు. (లేవీ 25:44-46)

493. ఇశ్రాయేలు జాతికి చెందిన బానిసచేత కఠిన సేవ చేయించుకొనకూడదు. (లేవీ 25:43)

494. పరదేశీయులెవ్వరు ఇశ్రాయేలు బానిస యెడల అనుచితముగ ప్రవర్తించుట అనుమతించకూడదు. (లేవీ 25:47,53)

495. ఇశ్రాయేలు ఆడబానిసను అన్యునికి అమ్మరాదు. (నిర్గమ 21:8)

496. ఆహారము, వస్త్రము, గృహవసతులు భార్యకుగాని, కుటుంబ సభ్యులకు గాని తక్కువ చేయరాదు. (నిర్గమ 21:10)

497. యుద్ధములో చెరపట్టిన స్త్రీని బానిసగా అమ్మరాదు. (ద్వితీయ 21:14)

498. యుద్ధములో చెరపట్టిన స్త్రీని బానిసగా చూడరాదు. (ద్వితీయ 21:14)

499. కోతపనికి వచ్చిన పనివాడు తన సహోదరుని పంటను తన కొరకు కోసుకొనకూడదు. (ద్వితీయ 23:25)

500. కోతపనికి వచ్చిన పనివాడు తను తినగలిగిన దానికి మించిన పంటను తీసుకొనకూడదు. (ద్వితీయ 23:24)

501. తీర్పు తీర్చునప్పుడు కొలతలోగాని, తూనికలో గాని, పరిమాణములో గాని మీరు అన్యాయము చేయకూడదు. (లేవీ 19:35)

Isaac E. Kusuma

502. న్యాయమైన త్రాసులు, న్యాయమైన గుండ్లు, న్యాయమైన తూము, న్యాయమైన పడి మీకుండవలెను. (లేవీ 19:36)

503. నీ పగవాని జంతువు భారముచే క్రుంగి పడిపోయిన యెడల సహాయము చేయుటకు వెనుకాడవద్దు. (నిర్గమ 23:5; ద్వితీయ 22:4)

504. హెచ్చు తగ్గులు గల వేరువేరు తూనిక రాళ్ళను మీయొద్ద గాని, మీ యింట గాని ఉంచుకొనరాదు. (ద్వితీయ 25:13,14)

505. నీ పొరుగువాని పాపములను సరిదిద్దకుండ వారి పాపములో పాలివారై యుండకూడదు. (లేవీ 19:17; ఎఫెసీ 5:11)

506. నీ సహోదరుని కీడుకు ప్రతికీడు చేయకుము. (లేవీ 19:18; 1థెస్స 5:15)

507. నీ సహోదరునిపై పగపట్టకూడదు. (లేవీ 19:18; 1థెస్స 5:13)

508. గ్రుడ్డివానిని త్రోవ తప్పించకూడదు. (ద్వితీయ 27:18)

509. నరహత్య చేయకూడదు. (నిర్గమ 20:13; యాకోబు 2:11)

510. నీ యింటిమీద నుండి ఎవరైనను క్రిందపడి చనిపోకుండా నీ యింటి పైకప్పును చుట్టూ పిట్టగోడ కట్టించవలెను. (ద్వితీయ 22:8)

511. శ్రమల దినములలో యాజకులు సమాజమునుద్దేశించి మాట్లాడవలెను. (ద్వితీయ 20:2-4)

512. శ్రమల దినములలో మన ప్రవర్తన ధర్మశాస్త్రాను సారముగ నుండవలెను. (ద్వితీయ 23:9; ప్రకటన 12:17; 14:12)

513. యావె యొక్క శిబిరమును పరిశుభ్రమైన స్థితిలో నుంచవలెను. (ద్వితీయ 23:10,11)

514. యావె యొక్క శిబిరమును పరిశుభ్రపరచుటకుగాను అవసరమయ్యే పనిముట్లు మీ యొద్ద నుంచుకొని ప్రతి యొక్కరు తమ వంతు బాధ్యత నిర్వహించవలెను. (ద్వితీయ 23:12-14)

515. నరహత్య విషయమైన కట్టడ. (ద్వితీయ 19:11-13)

516. పొరపాటున జరిగిన నరహత్య విషయమైన కట్టడ. (సంఖ్యా 35:22-25)

517. మరణశిక్ష నొందిన వాని శవమును అదే దినమున పాతి పెట్టవలెను. (ద్వితీయ 21:23)

518. నరహత్య చేసిన వానికి న్యాయాధిపతులు అతని వ్యాజ్యెమును వినినంత వరకు మరణ శిక్ష విధింపకూడదు. (సంఖ్యా 35:12)

519. చావదగిన నరహంతకుని ప్రాణముకొరకు మీరు విమోచన ధనమును అంగీకరింపక నిశ్చయముగ వానికి మరణ శిక్ష విధింపవలెను. (సంఖ్యా 35:31)

Isaac E. Kusuma

520. పొరపాటున హత్యగావించిన వాని యొద్ద విమోచన ధనమును అంగీకరింపక వానిని నిశ్చయముగ ఆశ్రయమపురుమలో నుంచవలెను. (సంఖ్యా 35:32)

521. ఎవనికీ ప్రాణహాని చేయకూడదు. (లేవీ 19:16)

522. మరణశిక్ష నొందిన వాని శవమును రాత్రివరకు మ్రానుపై నుంచకూడదు. (ద్వితీయ 21:22,23)

523. వ్యభిచరించకూడదు. (నిర్గమ 20:14; మత్తయి 5:27)

524. మోహపు చూపుతో హృదయమందు వ్యభిచరించకూడదు. (సంఖ్యా 15:39-41; మత్తయి 5:28)

525. నీతల్లితో లైంగిక సంబంధ పెట్టుకొనరాదు. (లేవీ 18:7)

526. నీ తండ్రి యితర భార్యలతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:8; 1కొరింథీ 5:1,2)

527. నీ సహోదరితో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:9; ద్వితీయ 27:22)

528. నీ మారటి చెల్లెలుతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:11)

529. నీ కుమారుని కుమార్తెతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:10)

530. నీ కుమర్తె కుమార్తెతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:10)

531. నీ కుమార్తెతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:10)

532. ఒక స్త్రీతోను, ఆమె కుమార్తెతోను లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:17)

533. ఒక స్త్రీతోను, ఆమె కుమారుని కుమార్తెతోను లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:17)

534. ఒక స్త్రీతోను, ఆమె కుమార్తె కుమార్తెతోను లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:17)

535. నీ తండ్రి సహోదరితో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:12)

536. నీ తల్లి సహోదరితో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:13)

537. నీ తండ్రి సహోదరుని భార్యతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:14)

538. నీ కోడలితో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:15)

539. నీ సహోదరుని భార్యతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:16)

540. నీ భార్య బ్రతికి యుండగా ఆమె సహోదరితో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:18)

Isaac E. Kusuma

541. బహిష్టువున్న స్త్రీలు అపవిత్రురాలు గనుక ఆమెతో ఎట్టి విధమైన లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:19)

542. నీ పొరుగువాని భార్యతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:20)

543. ఏ పురుషుడు జంతువులతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:23)

544. ఏ స్త్రీ జంతువులతో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు. (లేవీ 18:23)

545. ఏ పురుషుడు మరొక పురుషునితో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు.
(లేవీ 18:22; 1తిమోతి 1:10,11)

546. ఇంకొకరితో ప్రధానము చేయబడిన యువతితో లైంగిక సంబంధం పెట్టుకొనరాదు.
(లేవీ 19:20)

547. న్యాయబద్ధమైన పెండ్లి జరగకుండా ఏ స్త్రీతోను లైంగిక సంబంధం పెట్టుకొనరాదు.
(నిర్గమ 22:16,17)

548. మారుమనస్సు పొంద అంగీకరింపని అన్యదేవతారాధికులతో మీ కుమార్తెను గాని మీ కుమారునిగాని వివాహము చేయ ప్రయత్నించరాదు. (ద్వితీయ 7:3)

549. నీ కుమార్తె వ్యభిచారిణి యగుటకై ఆమెను వేశ్యగా చేయకూడదు. (లేవీ 19:29)

550. యింకొక వ్యక్తితో లైంగిక సంబంధం కలిగి తిరిగి వచ్చిన స్త్రీని పరిగ్రహింప కూడదు. (ద్వితీయ 24:4; లూకా 16:18)

551. సంతానములేని విధవరాలు తన భర్త కుటుంబము వారిని తప్ప అన్యుని వివాహమాడరాదు.
(ద్వితీయ 25:5)

552. తాను చెరచిన స్త్రీని వివాహమాడు ఆమెను పరిత్యజింపకూడదు. (ద్వితీయ 22:19)

553. తాను అవమానపరచిన స్త్రీని వివాహమాడువాడు ఆమెను పరిత్యజింప కూడదు.
(ద్వితీయ 22:19)

554. వ్యభిచార నిమిత్తమున గాక వివాహమాడిన స్త్రీని పరిత్యజింపకూడదు.
(ద్వితీయ 24:1; మత్తయి 5:32)

555. యావె సమాజము నుండి వెలివేయబడ కుండ ఉండుటకు తన్నుతాను చూసుకొనవలెను.
(ద్వితీయ 23:1)

556. పాపము చేసిన వారిని సరిదిద్దవలెను. (లేవీ 19:17; 1థెస్స 5:14; గలతీ 6:1)

Isaac E. Kusuma

557. వివాహము యావె ఆజ్ఞలానుసారము జరుగవలెను.
(ఆది 2:4; లేవీ 21:7-9,13,14; 1కొరింథీ 11:3,7; 1పేతురు 3:1-7; 1తిమోతి 2:8-15)

558. తాను వివాహమాడిన భార్యతో సంతోషముగ నుండవలెను. (ద్వితీయ 24:5)

559. ఒకడు సంతానము లేక చనిపోయినయెడల, అతని వితంతువును అతని సహోదరుడు పరిగ్రహింపవలెను లేక అతని సహోదరుడు ఆ వితంతువును విడిచిపెట్టవలెను.
(ద్వితీయ 25:5-10; మత్తయి 22:24)

560. వ్యభిచారము చేయుచున్నదని అనుమానించిన స్త్రీని, ధర్మశాస్త్రాను సారమైన పరీక్షకు నిలుపవలెను. (సంఖ్యా 5:12-15,31)

561. కన్యను బలవంతము చేసినవాడు పెండ్లి కుమార్తె వెల చెల్లించి ఆమె తండ్రి యిష్ట ప్రకారము ఆమెను పెండ్లాడి ఎప్పటికిని పరిత్యజింపకూడదు. (ద్వితీయ 22:29)

562. వివాహమునకు ముందు జరిగిన అన్యసంబంధములను బట్టి యాజకులు తీర్పు తీర్చవలెను.
(ద్వితీయ 22:13,15)

563. ఒకడు పెండ్లి కుమార్తె వెల చెల్లించినను ఆమె తండ్రి ఆమెనిచ్చి పెండ్లి చేయనొల్లనిచో అతని యిష్టప్రకారము జరిగించవచ్చును. (నిర్గమ 22:16,17)

564. యుద్ధమున పట్టుబడిన స్త్రీలను ప్రత్యేకమైన నియమముల చొప్పున చూడవలెను.
(ద్వితీయ 21:11-14)

565. యాజకుడు జారస్త్రీని పెండ్లాడ కూడదు. (లేవీ 21:7)

566. యాజకుడు భ్రష్టురాలైన స్త్రీని పెండ్లాడ కూడదు. (లేవీ 21:7)

567. యాజకుడు పెనిమిటి విడనాడబడిన స్త్రీని పెండ్లాడరాదు. (లేవీ 21:7)

568. ప్రధాన యాజకుడు విధవరాలను పెండ్లాడరాదు. (లేవీ 21:14)

569. ప్రధాన యాజకుడు భ్రష్టురాలైన స్త్రీని పెండ్లాడరాదు. (లేవీ 21:14)

570. ప్రధాన యాజకుడు పెనిమిటి విడనాడబడిన స్త్రీని పెండ్లాడరాదు.
(లేవీ 21:14; మత్తయి 19:9)

571. ప్రధానయాజకుడు జారస్త్రీని పెండ్లాడరాదు. (లేవీ 21:14)

572. ప్రధానయాజకుడు కన్యగానున్న వధువును మాత్రమే పెండ్లాడవలెను.
(లేవీ 21:13; 2కొరింథీ 11:2)

573. యజమానుడుగాని, అతని కుమారుడుగాని అతని సేవకురాలైన ఇశ్రాయేలీయురాలిని పరిగ్రహింపవచ్చును. (నిర్గమ 21:8,9)

Isaac E. Kusuma

574. యజమానుడుగాని, అతని కుమారుడుగాని అతని సేవకురాలైన ఇశ్రాయేలీయురాలిని పరిగ్రహింప యిష్టపడనిచో ఆమెకు స్వేచ్ఛ నియ్యవలెను. (నిర్గమ 21:8)

575. క్రొత్తగా పెండ్లి అయిన వరుని యుద్ధమునకు పంపక ఒక ఏడాది కాలము వధువును సంతోష పెట్టుటకు ఉండనీయవలెను. (ద్వితీయ 24:5; 1కొరింథీ 7:3,33)

576. మీ కుమార్తెలలో ఎవతెయు వేశ్యగా (దేవదాసి) నుండకూడదు. (ద్వితీయ 23:17)

577. మీ కుమారులలో ఎవడును పురుషగామిగా నుండకూడదు. (ద్వితీయ 23:17)

578. దొంగతనము చేయరాదు. (నిర్గమ 20:15; ఎఫెసీ 4:27,28)

579. దోచుకొనకూడదు. (లేవీ 19:13, 1కొరింథీ 5:11)

580. ఎవ్వరినీ అపహరింపకూడదు. (నిర్గమ 21:16; 1తిమోతి 1:10)

581. సరిహద్దు రాళ్ళను తొలగింపరాదు. (ద్వితీయ 19:14)

582. ఎవ్వరికీ కీడు తలపెట్టరాదు. (లేవీ 19:13)

583. దొంగలించిన సొత్తు తిరిగి అప్పగించవలెను. (లేవీ 6:2-5)

584. పోగొట్టుకున్న సొత్తు దొరికిన యెడల తిరిగి దాని యాజమానునికి అప్పగించవలెను. (ద్వితీయ 22:1)

585. దొంగ దొంగలించిన సొమ్ము తిరిగి చెల్లించవలెను. అట్లు చెల్లించలేని పక్షమున అతడే అమ్మబడవలెను. (నిర్గమ 22:1-4)

586. నీ దగ్గర దాచిన విలువైన వస్తువులను జాగ్రత్తపరచలేని యెడల నీవు తీర్పుకు లోనవుదువు. (నిర్గమ 22:7-8)

587. నీ దగ్గర దాచిన జంతువును కాపాడలేని పక్షమున నీవు తీర్పుకు లోనవుదువు. (నిర్గమ 22:10-13)

588. నీ సహోదరుడు పోగొట్టుకొనినది ఏదైనను నీకు దొరికిన యెడల దానిని అతనికి అప్పగించవలెను. (ద్వితీయ 22:1-3)

589. యావకు చెందవలసిన దశమ భాగములను, ప్రతిష్ఠితార్పణములను తడువు లేక దొంగతనము చేయకూడదు. (నిర్గమ 22:29; మలాకీ 3:8)

590. నీ సహోదరునిపై రహస్యముగా కీడు తలపెట్టకూడదు. (ద్వితీయ 27:24)

591. నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు. (నిర్గమ 20:16; మత్తయి 15:19,20)

592. ఏ ఒక్కరితోను అబద్ధమాడకూడదు. (లేవీ 19:11; ఎఫెసీ 4:25)

Isaac E. Kusuma

593. ఇతర మనుష్యులకు చెందిన ఆస్తి విషయమై అబద్ధ ప్రమాణము చేయరాదు. (లేవీ 19:11; 6:2)

594. న్యాయ విషయములోగాని, విచారణలోగాని సాక్ష్యమిచ్చునప్పుడు సత్యమునే చెప్పవలెను. (నిర్గమ 23:2)

595. ఒక వ్యాజ్యెము విషయములో నిజము తెల్సినప్పుడు నిలబడి సాక్ష్యమియవలెను. (లేవీ 5:1)

596. సాక్షియిచ్చిన సాక్ష్యమును యాజకులు పరీక్షించవలెను. (ద్వితీయ 13:14)

597. అబద్ధ సాక్ష్యమునకు ధర్మశాస్త్రానుసారముగా తీర్పు తీర్చవలెను. (ద్వితీయ 19:18,19)

598. లేని వార్తలు పుట్టింపకూడదు. (నిర్గమ 23:1; లూకా 3:14)

599. ఒకడు చేసిన పాపమును కప్పిపుచ్చకుండ న్యాయ విచారణలో సాక్ష్యమియవలెను. (లేవీ 5:1)

600. పొరుగువాని మీద చాడీలు చెప్పకూడదు. (లేవీ 19:16)

601. అబద్ధమునకు దూరముగా నుండుము. (నిర్గమ 23:7; ప్రకటన 22:15)

602. అన్యాయపు సాక్ష్యము నిచ్చుటకై దుష్టునితో నీవు కలియ కూడదు. (నిర్గమ 23:1)

603. నీ పొరుగువాని ఆస్తిని ఆశింపరాదు. (నిర్గమ 20:17; 1యోహాను 2:16)

604. యిల్లు కట్టుకున్నవాడు వేరొకడు తన యిల్లును అనుభవించకుండ యుండునట్లు గృహప్రవేశమునకు ముందు యుద్ధమునకు వెళ్ళకూడదు. (ద్వితీయ 20:5)

605. అన్యదేవతారాధికుల ఆస్తులు ఆశింపరాదు. (ద్వితీయ 7:25; రోమా 7:7)

606. నీపొరుగువాని సేవకుడను ఆశింపరాదు. (నిర్గమ 20:17)

607. పొరుగువాని దాసిని ఆశింపకూడదు. (నిర్గమ 20:17)

608. నీ పొరుగువాని పశు సంపదను ఆశింపరాదు. (నిర్గమ 20:17)

609. నీ పొరుగువాని భార్యను ఆశింపరాదు. (ద్వితీయ 5:21)

610. స్త్రీని ప్రధానము చేసుకున్నవాడు వేరొకడు ఆమెను పరిగ్రహింపకుండ యుండునట్లు వివాహము చేసుకొనకుండ యుద్ధమునకు వెళ్లకూడదు. (ద్వితీయ 20:7; ప్రకటన 3:11)

611. ద్రాక్షతోట వేసుకున్న వాడు దాని ఫలములను వేరొకడు అనుభవించకుండ యుండునట్లు యుద్ధమునకు వెళ్లకూడదు. (ద్వితీయ 20:6)

612. అధైర్యపరుడు యుద్ధములో తన సహోదరులను అధైర్యపరచకుండ యుండు నిమిత్తము యుద్ధమునకు వెళ్లకూడదు. (ద్వితీయ 20:8)

613. నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు. (నిర్గ 20:17; ద్వితీ 5:21; రోమా 13:8-10)

Isaac E. Kusuma